అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వాడండి తామరపౌడరు వాడండి
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

ఆంధ్రపత్రిక

అన్ని నొప్పులకు అమృతాంజనము
60 సంవత్సరముల సేవచే పేరొందినది!
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

THE ANDHRA PATRIKA - MADRAS సంపుటం 41. సంచిక 315 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 19-2-1955 Reg. No. M. 1118 6 పేజీలు వెల 1 అణా.

మూడోఘట్టంలో కూడా ప్రజాస్వామ్య పక్షాలకే అఖండ విజయం

37 కొత్త స్థానాలకు పోలింగ్: ఇప్పటికి మొత్తం 120 అభ్యర్థులఎన్నిక సమాప్తి

కర్నూలు, ఫిబ్రవరి 18: నేడు జరిగిన పోలింగులో ఆంధ్ర శాసనసభలోని 120 స్థానాలకు ఎన్నికపూర్తిఅయింది. ఇ: 76 స్థానాలకు మూ త్రి మే ఎన్నిక జరగాలి. 37 మంది అభ్యర్థులను ఎన్నుకొనుటకుగాను యీ వారళ 33 నియోజక వర్గాలలో పోలింగు జరిగింది. పోలింగులో యిది మూడవ ఘట్టం. పోలింగు మొదటిరోజు రెండవరోజు మాదిరిగానే, యివాళగూడా, దాదాపు చాలాచోట్ల పోలింగు చురుకుగానే ఉన్నది.

పోటీలేకుండా గెలిచిన 3 స్థానాలను కలుపుకొని మొత్తం 120 మంది అభ్యర్థుల ఎన్నిక నేటితో సమాప్తమైంది.

మిగతా అభ్యర్థుల ఎన్నిక ఫిబ్రవరి 23 వ 27 తేదీలలో జరుగుతుంది.

ఇవాళ పోలింగు జరుగుతున్న 33 నియోజక వర్గాలలోనూ మొత్తం 21 లక్షల ఓటర్లున్నారు. ఇవాళ జరిగే ఎన్నికలలో, ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు, ప్రదేశకాంగ్రెసు కార్యదర్శి శ్రీ చంద్రమౌళిగారు, ప్రకాశం ప్రభుత్వంలో మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి గారు, ప్రజాసోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ పి. వి. జి. రాజు, నడింపల్లి లక్ష్మీనరసింహారావుగారలు; మద్రాసు శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకరు శ్రీమతి అమ్మన్నరాజా, మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు శ్రీ ఆర్. వి. రామకృష్ణంరాజు కమ్యూనిస్టు నాయకుడగు శ్రీ జె. వి. జె. వల్లభరావుగారి సతీమణి శ్రీమతి జె. వి. జె. లక్ష్మిగారు, కాకాని వెంకటరత్నంగారు సహా మొత్తం 116 మంది అభ్యర్థులున్నారు.

విజయనగరంలో రాజు గెలిచే సూచన

విజయనగరం, ఫిబ్రవరి 18: ఈ ఉదయం సరిగ్గా 7 గం॥ లకు యీ నియోజకవర్గంలో అన్ని పోలింగు కేంద్రాలలోను పోలింగు ప్రారంభమైంది. 9 గంటలదాకా యీ పట్టణంలో పోలింగుచాలా మందంగా ఉన్నా, ఆ తర్వాత, ఓటర్లు విశేషంగా రాసాగారు. పోలింగు అప్పటినుంచీ చురుకుగానే జరిగింది. సాయంత్రానికల్లా కనీసం నూటికి 60 వంతులు ఓట్లుపోలు అవుతవని అనధికారవర్గాలవారు అంటున్నారు.

ఈ నియోజకవర్గంలో ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి. వి. జి. రాజుగారు, కాంగ్రెసు అభ్యర్థి పూసపాటి పురపాలకసంఘ మాజీ అధ్యక్షులు డా॥ బి. వి. సంజీవరావుగారు, కమ్యూనిస్టుపార్టి అభ్యర్థి డా॥ జె. వి. లక్ష్మీ (వల్లభరావుగారి సతీమణి) గారలు పోటీచేస్తున్నారు. అభ్యర్థులు ముగ్గురు, పట్నంలోని వివిధపోలింగు కేంద్రాలకు వెళి పోలింగు ధోరణియెలా ఉన్నదీ గమనిస్తున్నారు.

స్త్రీ ఓటర్లు చాలామంది శాంతంతో పోలింగు కేంద్రాలకు వెళి ఓటు వేస్తున్నారు.

సబ్ కలెక్టరు శ్రీ జి. ఎ. రామకృష్ణ, పోలీసు సూపరింటెండెంటు భవరాజుగారలు, వివిధ పోలింగు కేంద్రాలకువెళ్లి, అక్కడ ఏర్పాట్లు తీ: ఫీజేసి పోలింగుసిబ్బందికి అవసరమైన ఉత్తరువులు యిచ్చారు.

ఈ నియోజకవర్గంలో పోలింగు ధోరణిచూస్తే, ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ పి. వి. జి. రాజుగారు పెద్ద మెజారిటీతో గెలువవచ్చునని, విప్పాటీక వర్గాలవారు భావిస్తున్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగి వీలైనంత ఎక్కువమంది ఓటర్లు తమ ఓట్లను వేయడానికి వీలుగా, వివిధ పార్టీల అభ్యర్థులు, పోలింగు అధికారులకు యితోధికంగా తోడ్పడుతున్నారు.

తిరువూరు తండ్రికొడుకుల మధ్య తీవ్ర పోటీ

తిరువూరు, ఫిబ్రవరి 18: కృష్ణా జిల్లాకు చెందిన యీ నియోజకవర్గంలో, పోలింగు చాలా చురుకుగా సాగుతున్నది. ఇక్కడ పోటీ తండ్రీకొడుకులమధ్య. ఉదయం 7 గంటలకే అన్ని పోలింగు కేంద్రాలలోనూ, సుదీర్ఘమైన క్యూలు యేర్పడి, ఓటింగుకు సిద్ధంగా ఉన్నవి.

తిరువూరు పట్టణంలో హైస్కూలు వద్ద, శ్రీ నిశితినంపేట, ఉదయం ఏడు గంటలకే వందలాది ఓటర్లు క్యూలో నిలబడివున్నారు. హైస్కూలు ఆవరణలో 9 పోలింగుబూతు లున్నాయి. ఇక్కడ పోలుకావలసిన 7 వేల ఓట్లలో ఉదయం 9 గంటలకు 2600 ఓట్లు పోలైనవి. జనం పోలింగు ధోరణిచూస్తే, మిగతా నియోజకవర్గాలన్నింటికంటే, యిక్కడి చాలా ఎక్కువ పోట్లు పోలయ్యేటట్లు కన్పిస్తున్నది.

తిరువూరు నియోజకవర్గం హైదరాబాదు సంస్థాన సరిహద్దు వానుకొని ఉన్నది. ఇక్కడ మొ॥ 54000 మంది ఓటర్లున్నారు. 61 పోలింగు కేంద్రాలు యేర్పాటు చేయబడినవి.

కాంగ్రెసు అభ్యర్థిగా పల్చిమకృష్ణా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పేట బాపయ్యగారు, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా ఆయనకొమారుడు పేట రామారావుగారు పోటీ చేస్తున్నారు.

"నా కుమారుడితోనే నేను పోటీ

(5 వ పేజీ చూడుడు)

'నా ఓటు నెంబరు ఇవ్వండి'

—(o)—

గవర్నరు ఛలోక్తి

కర్నూలు, ఫిబ్రవరి 18: గవర్నరు శ్రీ త్రివేదీ, యీ వేళ గుత్తి పట్టణంలో, ఒక పోలింగు కేంద్రం సందర్శించినప్పుడు అక్కడ కమ్యూనిస్టు అభ్యర్థి తాలూకు ఒకపోలింగు ఏజెంటును "నా ఓటు నెంబరు యివ్వండి," అని ఛలోక్తిగా అడిగారు. మీకు ఓటు లేదండీ అని ఆ ఏజెంటు సమాధానమిచ్చాడు.

గుత్తి నియోజకవర్గంలో పోలింగ్ ధోరణి

గవర్నర్ శ్రీ త్రివేదీ తనిఖీ

కర్నూలు, ఫిబ్రవరి 18: రాష్ట్ర గవర్నరు శ్రీ సి. యం. త్రివేదీ యీ ఉదయం అనంతపురంజిల్లా గుత్తి నియోజకవర్గంలో, గుత్తి పట్టణమందలి 11 పోలింగు కేంద్రాలను సందర్శించారు.

ఇది ద్విసభ్య నియోజకవర్గం. 5 గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో యిద్దరు మెడ్యాల్టు తిరగతులకు చెందినవారు. ఇదిగాక యీ జిల్లాలో పోలింగు జరుగుతున్న మరొక నియోజకవర్గం గోరంట్ల. గుత్తి పట్టణంలో గవర్నరు సందర్శించిన 11 పోలింగు కేంద్రాలలోనూ, ఉదయం పోలింగు చాలా మందకొడిగా ఉంది. పోలింగు చాలా అసంతృప్తిగా ఉందని గవర్నరు శ్రీ త్రివేదీ అన్నారు.

పోలింగు కేంద్రంనుంచి బయటకువస్తూ, ఎండలో నిలబడిఉన్న స్త్రీ ఓటర్లను చూచి, అబ్బ, యీ ఓట్లుపోసేసేవని, "ఆడవాళ్లకు నిజంగా నరకంలా" ఉన్నది అని గవర్నరు అన్నారు. ఈ చోటు పోలింగు కేంద్రం యేర్పాటుచేయడానికి తగినదిగాలేదని. ఏదో ఆ బాధ దనం ఏర్పాటుచేసుకొండని అడ ఓటర్లకు గవర్నరు సలహాయిచ్చారు.

అంగరక్షకుడు కెప్టెన్ డి. ఎస్. రావుగారు వెంటరాగా శ్రీ త్రివేదిగారు ఉదయం 7 గంటలకు కర్నూలు నుంచి బయలుదేరి 9 గంటలకు గుత్తి చేరుకొన్నారు. అక్కడ అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ కె. కొండలరావుగారు జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఎన్. పి. సెతూరుగారు తదితర అధికారులు గవర్నరుకు స్వాగతమిచ్చారు.

గుత్తి నియోజకవర్గంలో ఐక్యకాంగ్రెసు అభ్యర్థి శ్రీ పందా నారాయణప్ప (రూరల్ ఎం. ఎల్. ఎ.) కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ తాతిశెట్టి వెంకటేశ్వరరావు ప్రజాసోషలిస్టుపార్టి అభ్యర్థి శ్రీ జి. సి. వెంకన్నగారలు జనరల్ స్థానానికి, శ్రీయుతులు శ్రీ రాజారాం (కాంగ్రెసు) ఎం. గోవిందులు (కమ్యూనిస్టు) గారలు రిజర్వుడు స్థానానికి పోటీ చేస్తున్నారు.

గవర్నరు శ్రీ త్రివేదిగారు గుత్తిపట్టణంలో, లండన్ మిషన్ స్కూలులో యేర్పాటు చేయబడిన ఆరుపోలింగు కేంద్రాలను-మూడు మగ ఓటర్లకు, మూడు ఆడ ఓటర్లకు-మొట్టమొదటగా సందర్శించారు.

9 గంటలదాకా, మగవాళ్లను ప్రత్యేకించి నవళక పోలింగుకేంద్రంలో, 759 ఓట్లలోనూ, 74 ఓట్లుమాత్రమే పోలైనవి. మిగతా రెండు పోలింగుకేంద్రాలలో, ఒకదానిలో, మొత్తం 834 ఓట్లలోనూ, 112 ఓట్లు, మరొకదాంట్లో, మొత్తం 772 ఓట్లలోనూ, 48 ఓట్లుమాత్రము పోలైనవి.

దాదాపు అన్ని పోలింగు కేంద్రాల వద్ద, గవర్నరు శ్రీ త్రివేదిగారు వివిధ అభ్యర్థులతాలూకు పోలింగుఏజెంట్లతో మాట్లాడారు. ముఖ్యంగా, వాళ్లు యేయే వృత్తులు చేస్తున్నారు, ఎంతవరకు చదువుకొన్నారు, యి త్యాది విషయాలు తెలుసుకొనుటలో శ్రీ త్రివేదిగారు ఎక్కువ ఆసక్తి చూపారు.

మరొక ఏజెంటును పరిస్థితులు ఎలా ఉన్నవి అని గవర్నరు ప్రశ్నించగా, ఏదో యిలా ఉన్నవి అని ఆతను చెప్పగా, ఆ ధలో శ్రీ గవర్నరుకు సంతోషం కల్గించింది. ఒక పోలింగు ఏజెంటు ధరించిన పొడుగాటి టోపీ మాచి గవర్నరు ఛలోక్తిచేశారు. అక్కడక్కడ ఒకకుర్రవాడు కనిపిస్తే, యితను గూడా ఓటరే వా అని తమాషాగా గవర్నరు అన్నారు. ఈలోగా ఒకరు, ఓటర్లు యిలా వెళ్లాలి అని పెద్దగా కేకలతో అరుస్తూంటే, అతనికంఠం చాలా పెద్దదిలా ఉన్నది పోలింగు కేంద్రంవద్ద యిలా కేకలు వద్దనికి రావు అని గవర్నరు అన్నారు. ఫిబ్రవరి 15 తేదీన పెద్దుర్తి పోలింగు కేంద్రానికి తాను వెళ్ళానని అక్కడ పోలింగు చాలా మందకుగా సాగిందని, యిక్కడ గుత్తిలో పోలింగు చాలా మందకొడిగా ఉన్నదని గవర్నరు అన్నారు.

పాఠశాలలో ఆడవాళ్లు ఓటు చేయడానికి ప్రత్యేకంగా పోలింగు కేం

(5 వ పేజీ చూడుడు)

వ్యాపారసంస్థల్లో పెద్ద ఉద్యోగుల జీతాలు

గరిష్ఠప్రమాణసమస్యపై అధిష్ఠానవర్గ పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ఏకంపెనీలోగానీ అత్యున్నతాధికారపదవికి వుండే వేతనానికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయిస్తూ శాసనం చేయాలన్న ప్రతిపాదన కూర్చి, 6 తేదీలలో ఇక్కడ జరగనున్న కాంగ్రెసు కార్యకర్త సమావేశంలో పరిశీలనకు రావచ్చునని తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనను అఖిల కాంగ్రెసు మహాసభలో కే ప్రవేశపెట్టాలని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కె. పి. త్రిపాఠీ తెలిపారు. మౌలానా ఆజాద్ దీనిని నుండు కార్యకర్తల పరిశీలించటం నుంచిదిని సలహా ఇచ్చినందున అందుకు ఒప్పుకొన్నారు.

పరిశ్రమలు, వ్యాపార సంస్థలలో పెద్ద హోదాలలో వున్నవారికీ, పెద్ద పెద్ద జీతాలు, వాటిలోనే కార్మికులకు నిత్యజీవనానికి కూడా చాలని జీతాలు వుండటం జేసబజేకాక, సాంఘిక న్యాయానికీ, ఆరోగ్య రాజ్యాంగాన్నే శాసనికీ భిన్నమనీ, కనుక, కార్మికులకు కూలిగానీ, నిత్యజీవనానికి చాలని జీతంగానీ ఇచ్చేపరిశ్రమ, లేక వ్యాపారసంస్థ అందులో పనిచేసే పెద్ద ఉద్యోగులలో ఎవరికీ కూడా ప్రధాన మంత్రి తీసుకొనే జీతంకంటే ఎక్కువ జీతం ఇవ్వరాదని అతీర్మానంలో వుంది.

అశోక్ మెహతా ప్రభృతులు కాంగ్రెస్‌లోచేరే సూచన

ప్రజాసోషలిస్టుపార్టీలో కలతలు

బొంబాయి, ఫిబ్రవరి 17: భారత ప్రజాసోషలిస్టుపార్టీ వర్గాలలో తీవ్ర సంక్షోభం ఒకటి తయారవుతున్నదనియు పి. ఐ. వి. లేఖరి తెలియజేస్తున్నాడు. పార్టీ ప్రముఖుల్లో ఒకరయిన అశోక్ మెహతా కొందరు అనుయాయులతో సహా కాంగ్రెసులో ప్రవేశించబోతున్నారనీ, తిరిగీ, పార్టీ జాతీయ సమావేశం జరిగేవరకూ తమ వర్గాన్ని పార్టీలో ప్రత్యేక వర్గంగా నడవటానికి నిశ్చయించారనీ వార్తలు ప్రబలినవి.

ఈవార్తలు నిరాధారమయినవనీ, దుర్ముద్రేశంతో ప్రచారం చేయబడుతున్నవనీ అశోక్ మెహతా నేడు ఢిల్లీలో ఒక ప్రకటన చేశారు. అయితే పార్టీ మాజీ కార్యదర్శి మధూనిమాయే నేడు బొంబాయిలో ఒక ప్రకటన చేస్తూ అశోక్ మెహతాకు సిద్ధాంత నిజాయితీ లేదని విమర్శించారు.

"అశోక్ మెహతా చాలా చదువుకున్నాడు. అయితే ఆయనకు సిద్ధాంత నిజాయితీ లేదేమో. 1947 లో కాంగ్రెసునుంచి సోషలిస్టుపార్టీని బయటికి నడిపించేందుకు యువజనం అయిన్న నాయకుడుగా ఎన్నుకున్నారు. గత ఎన్నికలకుముందు దేశంలో ఉన్న కాంగ్రెసు ప్రతిపక్షాలవల్ల సోషలిస్టుపార్టీ అధికారంలోకి రాగలదని ఆయన అనుకున్నాడు. దానిమీద పెద్ద పెద్దదేశాల్లో కాంగ్రెసుకంటేసంస్థలో సహకరించటం సోషలిస్టు ఉద్యమానికి ప్రమాదకారి అంటూ 'డెమొక్రటిక్ సోషలిజం' అనే పుస్తకంలో వాదించాడు. కాని ఎన్నికల్లో పార్టీ పెద్ద దెబ్బతిని, తమకూడా ఓడిపోవటంతో "ఆర్థిక ప్లానింగు రాజకీయాలు" అనే పుస్తకంద్వారానీ, తన పదవుడ్డదేశంలోని 'ప్రజాస్వామిక' పక్షాలు ప్రభుత్వంలోనూ, బయటనూకూడా సహకరించాలని వ్రాశారు. అంతేకాదు తీవ్రంగా వాదానికి వ్యతిరేకంగా మొదటి పుస్తకంలో వ్రాసిన అంశాలు [illegible] మద్రణలో [illegible] వరకు మిత్రి చేశారు.

అదికి తీర్మానంలో సహకరించాలని మెహతావర్గం వాదిస్తున్నది. అంటే సహకారం ఎందులో? రోడ్లు వేయటం, కాలవలు తవ్వటం, హిందీ ప్రచారం, వయోజన విద్య, బర్త్ కంట్రోలు, కుటుంబ ప్లానింగ్ ప్రచారాల్లోనా? ప్రజలు ముందుకు వస్తుంటే వీటితో సహకరించవద్దని ఎవరన్నారు? మెహతా సహకారం అధికారంలో పాలుపంచుకొనటమే అవుతుంది. రాబడులకు గరిష్ఠప్రమాణం నిర్ణయించకుండా, పన్నులను మాత్రం ఎక్కువ చేయాలన్న కృష్ణమాచారిగారి ప్రతి

(5 వ పేజీ చూడుడు)

ఫజ్లుల్‌హక్‌పై విశ్వాస, అవిశ్వాస తీర్మానాలు: పార్టీ సమావేశంలో గందరగోళం: ఉభయుల సంఘర్షణ

ఢాకా, ఫిబ్రవరి 17: రహస్యంగా ప్రబలమైన పోలీసు కావలాలో జరిగిన ఐక్యరంగ అసెంబ్లీ పార్టీ సమావేశం గందరగోళంలో ముగిసింది. 222 సభ్యులలో 196 మంది సభకు హాజరైనారు.

ఫజ్లుల్ హక్కుపై విశ్వాస రాహిత్య తీర్మానం 106-79 వోట్లతో నెగ్గిందని ఆవామీ లీగ్ వారు, హక్ పై విశ్వాస తీర్మానం 132 వోట్లతో నెగ్గిందనీ 18 గురు వోటు చేయలేదనీ ఫజ్లుల్ హక్ అనుచరులు సభ అయిపోయిన తర్వాత తెలిపారు.

సభా ప్రారంభమవగానే, సభకు ఎవ్వరు అధ్యక్షతవహించాలి అనే ప్రశ్న పైకిగాదా వచ్చింది. ఐక్యరంగ ఎసెంబ్లీ పక్షనాయకుడుగా ఫజ్లుల్ హక్ అధ్యక్షస్థానాన్ని ఆక్రమించాడు. మౌలానా అబుల్ రషీద్ అధ్యక్షుడుగా వుండాలనీ, ఫజ్లుల్ హక్ పై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని విచారించబోతున్న సభకు ఫజ్లుల్ హక్ అధ్యక్షుడుగా వుండడం ఉచితం కాదని ఆవామీలీగ్ సభ్యుడొకడు సూచించాడు. ఈ సూచనను హర్షిస్తూ ఆవామీలీగ్ వారు, నిరసిస్తూ ఫజ్లుల్ హక్ అనుచరులు కేకలువేశారు. మౌలానా రషీదును ఫజ్లుల్ హక్ ప్రక్కన ఒక కుర్చీలో కూర్చుని తానే సభాధ్యక్షుడనని అన్నాడు. ఈవిధంగా ఏకకాలమున 2 సభలు కొంతకాలం వరకు జరిగాయి.

వినోద విజ్ఞానాభిలాషులకు పార్టీభేదాలు లేవు
మిలటు
అందరినీ ఆనందపరిచే
విజయవారి
మిస్సమ్మకు
వేయండి!

ఫారోజా సమస్యపై ఇష్టాగోష్ఠి చర్చలు

పరిష్కారానికి సహాయపడగలవని ప్రధాని నెహ్రూ విశ్వాసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ఫారోజా సమస్యను పరిష్కరించడం విషయంలో ముందుగా మూజువాణీ పద్ధతి సమాలోచనలు జరగడం అవసరంఅని, ఆ ఎద్ధతిలో తగినకు గట్టివిశ్వాసం వున్నదని భారత ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడిద్పుట ఉద్ఘాటించారు.

ప్రధాని నెహ్రూ లండన్‌నుంచి బొంబాయిమీదుగా నేడు ఇక్కడకు చేరుకున్నారు. పాలం విమానాశ్రయంలో దిగగానే ప్రధానికి అధికారులు, అధికారులు, ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు. రాష్ట్రపతి డా॥ రాజేంద్రబాబు, కేంద్ర మంత్రులు, విదేశీ రాయబారులు అంతా విమానాశ్రయానికివచ్చారు.

ఈసందర్భంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఫారోజా సమావేశానికి ఫలానా, ఫలానా రాజ్యాలను ఆహ్వానించాలని తాను ఎప్పుడు సూచనలేవీ వుండలేదని, అటువంటి పట్టుదలలు, పద్ధతులు తన నైఖరికి వచ్చిన విషయాలు కావని, అయితే ఈ సమస్యను పరిష్కారం చేసేందుకుగాను ఏదో ఒక మార్గాన్ని కనుకొనాలని మాత్రం నేను సూచించివున్నానని అన్నారు. ఈ సమావేశాలు, సమాలోచనలు ఆదిలోనూ జాగ్రత్తగా జరగడం మంచిదని నాకు తోస్తున్నది. అవసరమైతే ఇటువంటి సమావేశాలలో చర్చలను ఏర్పాటుచేయాలని నన్ను అడిగితే, అందుకు సాయపడేట్లుగా ప్రయత్నిస్తాను అన్నారు.

బొంబై విలేఖరులగోష్ఠిలో నెహ్రూ సూచన

బొంబాయి, ఫిబ్రవరి 17: రష్యా సూచన చేసిన ఫారోజా సమావేశంలో రెండు నెలలదాకా జరక్కపోవచ్చునని అంటున్నారు. ఈ విషయాన్ని పండిత నెహ్రూ లండన్‌నుంచి వచ్చి ఇక్కడ దిగిన అనంతరం తెలియ వచ్చిన విషయం అని గూడా అంటున్నారు.

ఈ సమావేశం విషయమై ఇండియా వైఖరి యేమో విశదంగా అన్ని వేళలకు తెలిసివేయవున్నది. క్రింటటి జనీవా సభలో ఉత్తర, దక్షిణ వియత్నాంలను రెండింటిని పిల్చివట్లే, ఇప్పుడు, ఈ జరిగే సమావేశానికి కమ్యూనిస్టు, జాతీయ వైపులను రెంటిని పిలవడం యోగ్యం అని ఇండియా భావిస్తున్నది. కాగా ఈ విషయం కేవ ఏప్రిల్‌లో జరిగే ఆసియా ఆఫ్రికా సమావేశంలో సంప్రదించాలని కొందరు గూడా అభిప్రాయం భావిస్తున్నారు.

నాల్గుజిల్లాలలో మొత్తం 39 పంచాయతీలకు ఎన్నికలు

—ఆంధ్రప్రభుత్వ ఉత్తర్వు

కర్నూలు, ఫిబ్రవరి 18: నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలలోని 39 పంచాయతీలకు ఎన్నికలు జరుపవలసినదిగా ఉత్తర్వు చేయబడింది.

పంచాయతీల పేర్లు

నెల్లూరుజిల్లా; కొడవలూరు, పంపూరు, పల్లిపు గోరులపల్లి, మెనకపూరు, మామిడి, [illegible] పేట, వెదురుపల్లి, సోమరాజపల్లి.

కర్నూలుజిల్లా; కలుగోట్ల, ఆలుమల్లి, ఉప్పలపాడు, పెంకల్లి, బల్లికొంతలపాడు, ఉసిలంపాడు, దుర్గదేవరం, కల్లూరు, పెద్దూరు.

చిత్తూరుజిల్లా; దుడుకుకొత్తి, గిన్నిమిట్ట, పద్దపంజలి, పందిళ్ళపల్లి, అగ్రహారం, రెడ్డివారిపల్లె, పులికల్లూరు కోట కొండ, జలపతూరు, పాయ్య, వలసంగళం, ఎంబిరకుప్పం.

అనంతపురంజిల్లా; రాప్తాడు, పెనుకొండ, ఉంగరకల్లు, ఉద్దేహాళు, పామిడి, కొత్తి, తిమ్మకల్లు, ఆనులదిన్నె, అప్పదర్లు, గాదకల్లు.

ఎన్నికలతేదీలు తరువాత ప్రకటింపబడును.

నర్సాపురం తాలూకా అవంట పంచాయతీ అధ్యక్షులు శ్రీ వి. సత్యనారాయణగారు పదవినుంచి తొలగింపబడినారు.

ది ఆంధ్రా కో-ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్టిగేజి బ్యాంక్ లిమిటెడ్
పి. బి. నెం. 5051, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
ప్రెసిడెంటు: శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం, బి. ఎ., బి. ఎల్., ఎం. ఎల్. సి.
4% 1965-67 డిబెంచర్లకు చందాలు పూర్తిగా వసూలైనవని తెలుపుటకు సంతసించుచున్నాము. ఇంకా ఈ డిబెంచర్లకు చందాలు తీసుకొనబడవు.
మోచర్ల. దత్తాత్రేయులు, సెక్రటరీ.

సమతాసిహం
ఉదయమేరాసుకుంటే!
సౌకుమార్యం
గంటలతరబడివుంటుంది!
ఉక్కిక్కి పోకి దాల్కమ్ పౌడర్ చల్లుకుంటే ఎంత ఉత్సాహం వస్తుంది! ఆ సౌకుమార్యభావన గంటలకొలది యథాతథంగా వుంటుంది. చెమటను పీల్చివేస్తుంది... చర్మం పెట్టకుండాను, చిటపటలాడకుండాను నివారిస్తుంది. మీరు ప్రశాంతంగా, హాయిగావుంది సుగంధ పరిమళంతో మహోల్లాసంగా వుంటట్టు చేస్తుంది.
1806 నుంచి శ్రేష్ఠతకు కాస్టర్ పేరు గాంచినది
కాశ్మీర్ బొకే
టాల్కమ్ పౌడర్
పురుషుల అతిసూక్ష్మ పరిమళం
శిశువుల జాతియే
Cashmere Bouquet
TALCUM POWDER

కావలెను

ఉన్నివలె నుండు రెయన్ కాల్వలు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. రు. 100/- నుండి 300/- వరకు ఆదాయం. సమాచారాలు ఉచితము. Bhushan Vijaya Textiles, Ludhiana. (PB)

ఏజెంట్లు కావలెను

ఏలూరు, రాజమండ్రి, చీరాల, తెనాలి, ఒంగోలులోను కడప, అనంతపూరుజిల్లాల లోని ముఖ్యగ్రామములలోను పుల్ సర్కిల్ క్రిప్పెడింగు పనులకు పైర్లను కాపాడు టేయుటకు ఏజెంట్లు కావలెను. Calicut Tyre Retreading Co., Bander Road, Vijayavada-2.

మద్రాసు, హైకోర్టు అప్ జుడికేచరు పెన్షనెంటరీ, ఇన్ పెక్టేటు జూరిస్‌డిక్షన్ ఓ. ఎ. నెం. 31/55

మరణించిన అన్నపూర్ణమ్మగారి ఆస్తులు అప్పులు విషయమై మరియు మరణించిన అన్నపూర్ణమ్మగారి కడవటి మరణశాసనము విషయమై.

పిటిషనరు: మంత్రిప్రగడ బాలగంగాధరరావు

1954 సవరంబరు 28-వ తేదీన, 2-సి, మౌంట్‌రోడ్డు, రాయపేట, మద్రాసు-14 నందు మరణించిన లేటు అన్నపూర్ణమ్మగారి ఆస్తులు, అప్పులకు లెటర్స్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ఇవ్వించవలసినదిగా, సదరు అన్నపూర్ణమ్మగారి వీలునామాలో తెలుపబడిన వారిలో ఒకరైన పై పిటిషనరు మంత్రిప్రగడ బాలగంగాధరరావు, 2-సి. మౌంట్‌రోడ్డు, రాయపేట, మద్రాసు-14 వారు 1954 సవరంబరు 22-వ తేదీ గల వీలునామా కాపీతో, మద్రాసు హైకోర్టు అప్ జూడికేచరుకు పై పిటిషన్ దాఖలు చేసియున్నారనియు, మీరెవరైన ఇందుకు ఆక్షేపణ తెలుపదలచిన పై కోర్టులో ఈ తర్వాత నిలువదలచి దరఖాస్తుచేయవలసి యుండునని ఇందు వెంట నోటీసు ఇవ్వడమైనది.

ఇండియా యూనియన్‌లో యుంటూన్న పరదు ఆస్తులు మొత్తం విలువ రు. 8,000/- లనియు నికరపు విలువ రు. 7,500/- లని మా ప్రమాణపూర్వకముగా తెలుపబడినది.

పి. ఆర్. కృష్ణరావు, పి. వి. శ్రీరామమూర్తి, పిటిషనరు అడ్వకేట్లు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

[illegible] రైల్ ట్రాఫిక్ [illegible] 1955 నుండి 31-3-1956 వరకు [illegible] మరమత్తులకు కాలము, బొగ్గు, [illegible] మున్న, ఇతర పొయ్యగ్రి, ఇండస్ట్రియల్ [illegible] టెండరులు, ఇండస్ట్రీలలోనుండి [illegible] ఇతర స్థలములనుండి మరోక [illegible] టెండరులు, కమర్షియల్ [illegible] టెండరులు, దక్షిణ రైల్వే, రాయపురం, వారు నీలు చేసిన [illegible] రు, 1955 మార్చి 12-వ తేదీ [illegible] మధ్యాహ్నం వరకు అంగీకరించుట. టెండర్లను రీజనల్ ట్రాఫిక్ మేనేజరు టెండరులుగారు గాని, లేక [illegible] ప్రతినిధి గాని 1955 మార్చి 14-వ తేదీ పోస్టుబాక్సు రీజనల్ ట్రాఫిక్ మేనేజరు టెండరులుగారి ఆఫీసులో [illegible] టెండర్లను పరిశీలింతురు.

ప్రతి టెండరుతో కూడా టెండరు డిపాజిటు క్రింద రు. 5000/-లను రీజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, మద్రాసు వారికి గాని, రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి గాని, ఇండియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి గాని చెల్లించి పొందిన క్యాష్ రసీదు, జతపర్చవలెను. రీజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, మద్రాసు - 8 వారిచేత టెండరు డిపాజిటు మొత్తము అంగీకరించుటకు ఆఖరు తేది 11-3-55. ఈ తేదీకి వరిమిలా చెల్లింపబడే డిపాజిటు మొత్తములను రైల్వే అడ్మినిస్ట్రేషన్ వారు అంగీకరింతురు.

టెండరు ఫారములు, కంట్రాక్టు యొక్క జనరల్ కండిషనులు గల కాపీ 1-3 రు. 5/-లు వంతున చెల్లించి రీజనల్ ట్రాఫిక్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, రాయపురం, మద్రాసు వారి నుండి పొందవచ్చును.

రీజనల్ ట్రాఫిక్ సూపరింటెండెంటు.

భారత ప్రభుత్వము

ఆహార, వ్యవసాయశాఖ

టెండరు నెం. 53877/54 - EI - 4 ఫిబ్రవరి 55.

అవడిలోని సెంట్రల్ బ్రోడ్జి గోడవున్నవద్ద 21-8-55నుండి, మద్రాసు పోర్టువద్ద 1-4-55 నుండి, 12 నెలల కాలము వరకు ఆహారధాన్యములు, పిండి, ఇతర సరకులు వగైరాలున్నూ, గోనె/పైబ్రిక్ సంచులను హండిలు చేయుటకు అనర్హమైన లేబరు, రవాణా యేర్పాటుచేయుటకై కంట్రాక్టరును నియమించుటకు టెండర్లు కోరబడుచున్నవి. పదరు టెండర్లు, రీజనల్ డైరెక్టరు (ఫుడ్) దక్షిణ రీజనల్, మద్రాసు వారికి 26-2-55 తేదీ సా॥ 4 గంటలలోగా చేరగలట్లు పంపవలెను. ఇందుకుగాను నిర్ణయించిన ఫారములలోనే టెండర్లు పంపవలెను. పదరు టెండరుఫారములు (యితరులకు మార్చిగూడదు); ఫారము 1-టికి రు 5/- వంతున రొకముగా చెల్లించి రీజనల్ డైరెక్టరు (ఫుడ్) దక్షిణ రీజియన్, నెం.41, వైట్సురోడ్డు, రాయపేట, మద్రాసు-14 వారి ఆఫీసునుండి పొందవలెను. (ఈ ఫారములకు చెల్లించిన సొమ్ము తిరుగు యివ్వబడదు) ఫారమునకు చెల్లించి పొందిన రసీదు టెండరు ఫారమునకు జతపర్చవలెను. లేనంటే పదరు టెండర్లు ఆలోచనకు తీసికొనబడవు. AC-95 (8)

కావలెను

మా సిల్కు, ఉన్ని వస్త్రములకు అనుకూలమైన సరఫరులపై ఏజెంట్లు కావలెను. వెంటనే వివరములకు వ్రాయండి: YOGEN VISHEE & Co., P. B. No. 940, Fort, Bombay.

అప్పులు స్వంత వూచిమీద రు. 1,000/- వరకు తేలిక వాయిదాల్లో చెల్లించునట్లు యివ్వబడును. వివరములకు. P. O. Box No. 3219. Bombay-3.

ఏలూరు అలీ సబు కోర్టులో

O. S. 16/39 E. P. 43/53

వాది:- వెంకటగిరి ఇందిరా దెవిగారు

ప్రతివాది:- మూమిడిపల్లి ఆదినారాయణ మూర్తి.

ఈ నంబరులో 25-3-55 తేదీని జరిపేటటు వంటి వేలంలో వాదిగారు పాట పాడుకొనుటకు సుముఖత్వమున్నూ, పాట మొత్తంలో నుండి డిక్రీబాకీ set off చేసికొనుటకు పర్మిషన్ ఇప్పించవలసినదిగా వాది పిటిషన్ దాఖలుచేసికొనియున్నారు. గనుక అందు విషయమై మీకు ఆక్షేపణలున్న, 5-3-55 తేదీని పై కోర్టువారి ఎదుట హాజరై, ఆక్షేపణలు తెలియచేసికొనవలెను. లేనిచో మీ వరోక్షమందు తీర్పు ఇవ్వబడును.

జి. సుబ్బారావు, అడ్వకేటు.

నోటీసు

భీమవరం మునిసిపాలిటీ

1-4-55 వ తేదీ నుండి 31-3-56 వ తేదీ వరకు భీమవరం పురపాలక సంఘం కార్యాలయం వద్ద మధ్యాహ్నం రెండు గంటలనుండి 5 గమీషనరు గారిచే వేలం చేయబడును అని ఇందు మూలముగా తెలియపరచడమైనది. బుధవారం సంత, ఆదివారం సంత, డియోలీ బజారు, బండ్లగేటు, బస్సు స్టాండు, స్లాటరు హౌసు. నోటిఫికేషను కాపీలు దరఖాస్తుపై పొందవచ్చును. కమీషనరు.

సెంట్రల్ రైల్వే

దాకు మెంట్లు పోయినవి

క్రింద వివరించబడిన స్టేషనులలో వారిని యెరుదురూ వివరించబడిన దాకు మెంట్లు కనుబడకుండా పోయినట్లు రిపోర్టు అందచ్చినది. గాన ప్రజలు వారిని మోసకార్యములకు వాడకుండునట్లు చూచుకొనవలసినదిగా కోరుచుండమైనది:-

(1) హార్బా॥ నెం. 5788 గల లోకల్ లగేజి టికెట్టు పుస్తకము; ట్రిప్లికేటులోనున్న నెం. 25 ఫోలియోలన్ని ఫాయిల్సు. (2) కర్సండ్:- నెం. 684 గల లోకల్ హార్బు కాయేజి మరియు దాగ్ టికెట్టు పుస్తకము, ట్రిప్లికేటులోనున్న నెం. 100 ఫోలియోలోని అన్ని ఫాయిల్సు. (3) వీజా:- నెం. 885 గల లోకల్ లగేజి టికెట్టు పుస్తకము, నెం. 41 ఫోలియో యొక్క బార్డ్సు ఫాయిల్; నెం. 62 ఫోలియో యొక్క రికార్డు ఫాయిల్; నెం. 59 ఫోలియో యొక్క ఓవర్సు ఫాయిల్. (4) కోపర్గాన్:- (ఎ) నెం. 5290 లోకల్ స్పెషల్ టికెట్టు ఫారు రిజర్వుడ్ అకామడేషన్, నెం. 21 గల ఫోలియో యొక్క ఓవర్సు ఫాయిల్ (బి) నెం. 9442 గల లోకల్ "పెయిడ్" పార్సిల్ పే బిల్లు పుస్తకము. ట్రిప్లికేటులోనున్న నెం. 65 ఫోలియో యొక్క అన్ని ఫాయిల్సు. (5) భక్తర్:- నెం. 7982 గల లోకల్ లగేజి టికెట్టు, ట్రిప్లికేటులోనున్న నెం. 98 నుండి 100 గల ఫోలియోలోని అన్ని ఫాయిల్సు. (6) బుద్ని:- నెం. 1008 గల లోకల్ ఎక్సెస్ ఫేర్ రసీదు పుస్తకము, నెం. 46, 48 ఫోలియోల అన్ని ఫాయిల్సు. (7) గ్వాలియర్:- నెం. 4098 లోకల్ లగేజి టికెట్టు, నెం. 100 ఫోలియో యొక్క ఓవర్ & గార్డ్సు ఫాయిల్సు. (8) కస్పా-సుకేసి:- నెం. 2032 ఫారిన్ "పెయిడ్" పార్సిల్ పే బిల్లు పుస్తకము; నెం. 22 ఫోలియో యొక్క రసీదు ఫాయిల్ (9) జమ్మడా:- నెం. 1214 లోకల్ "పెయిడ్" పార్సిల్ పే బిల్లు పుస్తకము; నెం. 99 & 100 ఫోలియో యొక్క రికార్డు ఫాయిల్. (10) కార్జత్:- నెం. 5878 లోకల్ స్పెషల్ టికెట్టు పుస్తకము; నెం. 88 గల ఫోలియో యొక్క ఓవర్సు ఫాయిల్ (11) నివారి:- నెం. 469 గల ఫారిన్ లగేజి టికెట్టు పుస్తకము; ట్రిప్లికేటులోనున్న నెం. 100 ఫోలియో యొక్క అన్ని ఫాయిల్సు. (12) ఫోల్ పూర్:- నెం. 2077 గల మెడికల్ అథారిటీ పుస్తకము నెం. 1 ఫోలియో యొక్క అన్ని ఫాయిల్సు. (13) తుల్పూర్:- ట్రావెలింగు అథారిటీ, డూప్లికేటులోనున్న నెం. 68, 78, 77, 79, 81, 84, 86, 88 ఫోలియోల అన్ని ఫాయిల్సు. (14) వాడిబందర్:- నెం. 5450 గల లోకల్ గూడ్సు ఇన్ వాయిస్ "టుపే" పుస్తకము; నెం. 86, 52 ఫోలియోల రైల్వే రసీదు ఫాయిల్సు. నెం. 1055 పుస్తకము; నెం. 8 ఫోలియోలోని ఇన్ వాయిస్, రైల్వే రసీదు రికార్డు ఫాయిల్సు.

ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

ఆంధ్ర

క్రింద వివరించిన పనులకు సీలు వేసిన కవర్లలో టెండర్లు కోరబడుచున్నవి. కవర్లపై టెండరు వివరములు వ్రాయవలెను.

1. ½ టన్ను బరువులు 20 అడుగుల దూరము వరకు హాండిలు చేయగల క్రేన్ కావలెను. ఈ క్రేన్ చేతితో పనిచేయగలట్లు, జీపు కొరకు జంటెంద బడిన 4 చక్రముల రెయిలర్ మీద బిగింప బడుగలట్లు వుండవలెను.

కావలసినవి..... 5 నెంబర్లు.

2. బోల్టుల తయారుకు స్టాండర్డు సమానా మిమను 3/4" వరకు విట్ వర్కు చేయుటకు, వీ. సీ. 50 సైకిల్సు విద్యుచ్ఛక్తి మీద పనిచేయగలదియు కావలెను. కావలసినవి...8 నెంబర్లు

3. 15" లైయా మీటరు నుండి 24" ల లైయా మీటరు వరకున్న, 8 అడుగుల లోతువరకున్న చేతితో గోతులు త్రవ్వగలిగిన సాధనములు...5 నెంబర్లు

పై అయిటములు సప్లయిచేయుటకు టెండర్లు 28-2-55 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు దాఖలుచేసికొనబడి, అదేదినము తెరువబడును.

ఎస్. వెంకటరమణన్,

డివిజనల్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, ఆంధ్ర ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, కర్నూలు మెంటు, బళ్లారి.

చిట్ టెండరు నోటీసు

సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి. అనంతపూరు సర్కిల్ వారిచే, అనంతపూరు సందలి తమ ఆఫీసునందు "అనంతపూరు సందలి ప్రభుత్వపు ఆర్ట్సు కళాశాల ప్రధాన భవనములయొక్క ఎక్సటెన్షన్ పనులకు" సీలువేసిన టెండర్లు 5-8-55 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు అంగీకరించబడును.

1. ½ టన్ను బరువులు 20 అడుగుల దూరము వరకు హాండిలు చేయగల క్రేన్ కావలెను. ఈ క్రేన్ చేతితో పనిచేయగలట్లు, జీపు కొరకు జంటెంద బడిన 4 చక్రముల రెయిలర్ మీద బిగింప బడుగలట్లు వుండవలెను.

కావలసినవి..... 5 నెంబర్లు.

2. బోల్టుల తయారుకు స్టాండర్డు సమానా మిమను 3/4" వరకు విట్ వర్కు చేయుటకు, వీ. సీ. 50 సైకిల్సు విద్యుచ్ఛక్తి మీద పనిచేయగలదియు కావలెను. కావలసినవి...8 నెంబర్లు

3. 15" లైయా మీటరు నుండి 24" ల లైయా మీటరు వరకున్న, 8 అడుగుల లోతువరకున్న చేతితో గోతులు త్రవ్వగలిగిన సాధనములు...5 నెంబర్లు

పై అయిటములు సప్లయిచేయుటకు టెండర్లు 28-2-55 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు దాఖలుచేసికొనబడి, అదేదినము తెరువబడును.

ఎస్. వెంకటరమణన్,

డివిజనల్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, ఆంధ్ర ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, కర్నూలు మెంటు, బళ్లారి.

చిట్ టెండరు నోటీసు

సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి. అనంతపూరు సర్కిల్ వారిచే, అనంతపూరు సందలి తమ ఆఫీసునందు "అనంతపూరు సందలి ప్రభుత్వపు ఆర్ట్సు కళాశాల ప్రధాన భవనములయొక్క ఎక్సటెన్షన్ పనులకు" సీలువేసిన టెండర్లు 5-8-55 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు అంగీకరించబడును.

(1) పిందవదికి అడ్డముగా L. S. 194, L. S. 478 మధ్య + 975.00. వరకు వాకా-పిలర్ ఫ్లోర్ సెక్షన్ మేడ వరి కట్టడపు పనులు కట్టుట.

(2) పిందవది కడ్డముగా L. S. 478, L. S. 802 మధ్య + 975.00 వరకు రెగ్యులేటరు కట్టుట.

(3) పిందవది యొక్క కుడివైపున L. S. 802, L. S. 1765 మధ్య + 990.00 వరకు మట్టి అడ్డకట్టయేర్పాటు చేయుట.

(4) పిందవది కడముగా కట్టిన రెగ్యులేటరుకు L. S. 468 వద్ద రెండును వైపు కాల్వకు హెడ్ స్లూయిస్ కట్టుట.

2. ప్లానులు, షెడ్యూళ్లు వగైరాలతో నున్న టెండరు వివరములు గల నిర్ణయించిన ఫారములు, ఫారము 1-కి రు. 1 టికి 0-0-8 వంతున అమ్మకపుపన్నుతో పటా చేరి రు. 16-4-0 (ఈ సొమ్ము తిరుగురాదు.) 21-2-55 నుండి 2-3-55 వరకు ఆఫీసు పని చేయుదినములలో యే రోజైనను చెల్లించి, దరఖాస్తు చేసి, సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసు మేనేజరుగారి ద్వారా పొందవచ్చును. ఆ తేదీకి వరిమిలా ఫారములకుగాను పంపబడు దరఖాస్తులు నిరాకరింపబడి వచ్చును.

3. టెండరు వంట చెల్లించవలసిన బయానా మొత్తము రు. 5,000/-

4. టెండరుఅంగీకరింపబడునప్పుడు చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిటు రు. 5,000/-

5. కంట్రాక్టు ఫారము : L. S. అనంతపూరు, 15-2-55. } సీ. శేషావతారం, సూపరింటెండింగు ఇంజనీరు.

చిట్ టెండరు నోటీసు

కడపజిల్లా, రాయచోటిలో కాలేజీ నిర్మించడానికి అడ్డముగా కొన్ని రిజర్వాయరు యేర్పాటు చేయుటకై దిగువ పనులకు సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. అనంతపూరు సర్కిలు వారు అనంతపూరు సందలి తమ ఆఫీసు నందు 10-8-55 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు సీలువేసిన టెండర్లు అంగీకరింతురు.

(1) పిందవదికి అడ్డముగా L. S. 194, L. S. 478 మధ్య + 975.00. వరకు వాకా-పిలర్ ఫ్లోర్ సెక్షన్ మేడ వరి కట్టడపు పనులు కట్టుట.

(2) పిందవది కడ్డముగా L. S. 478, L. S. 802 మధ్య + 975.00 వరకు రెగ్యులేటరు కట్టుట.

(3) పిందవది యొక్క కుడివైపున L. S. 802, L. S. 1765 మధ్య + 990.00 వరకు మట్టి అడ్డకట్టయేర్పాటు చేయుట.

(4) పిందవది కడముగా కట్టిన రెగ్యులేటరుకు L. S. 468 వద్ద రెండును వైపు కాల్వకు హెడ్ స్లూయిస్ కట్టుట.

2. ప్లానులు, షెడ్యూళ్లు వగైరాలతో నున్న టెండరు వివరములు గల నిర్ణయించిన ఫారములు, ఫారము 1-కి రు. 1 టికి 0-0-8 వంతుల అమ్మకపు పన్నుతో చేరి రు. 24-6-0 (యీ సొమ్ము తిరుగుయివ్వబడదు) 20-2-55 నుండి 5-3-55 తేదీల మధ్య ఆఫీసు పని చేయు దినములలో పేదేని యొక రోజు చెల్లించి, సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసు మేనేజరుగారి ద్వారా పొందవచ్చును. పై తేదీల తరువాతి ఫారములకుగాను దాఖలు చేయు దరఖాస్తులు నిరాకరింపబడవచ్చును.

3. పై పనులన్నింటికి టెండరు వంట ధరావతుగా చెల్లించవలసిన మొత్తము రు. 44,000/- (నలభైనాల్గు వేల రూపాయలు.)

4. టెండరు ఫారము, కంట్రాక్టు- K. 2. అనంతపూరు } సీ. శేషావతారం, 15-2-1955 } సూపరింటెండింగు ఇంజనీరు.

చిట్ టెండరు నోటీసు

కడపజిల్లా, బద్వేలులోలూకా, దిగువ సాగిలేరు ప్రాజెక్టుయొక్క మెయిన్ ఛానల్ మీద క్రాస్ రెగులేటరీ కటడము పనులకు 10-3-55 తేది మధ్యాహ్నం 3 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యుడి. అనంతపూరు సర్కిల్ వారిచే అనంతపూరు సందలి తమ ఆఫీసు నందు సీలువేసిన టెండర్లు దాఖలుచేసి కొనబడును.

(1) 10-1-440 మైలు వద్ద అక్విడక్టు ఒకటి (2) 0-7-10 మైలు వద్ద ఒకటి; 11-2-296 మైలు వద్ద ఒకటి: మొత్తము రెండు "బి" తరగతి వంతెనలు.

(3) 2-2-623 మైలు వద్ద ఒకటి; 4-7-650 మైలు వద్ద ఒకటి; 6-6-400 మైలు వద్ద ఒకటి; 9-4-0 మైలు వద్ద ఒకటి; 14-4-200 మైలు వద్ద ఒకటి మొత్తము అయిదు "ఎల్" తరగతి వంతెనలు.

(4) 8-5-229 మైలు వద్ద ఒకటి, 4-8-70 మైలు వద్ద ఒకటి, 8-1-363 మైలు వద్ద ఒకటి మొత్తము 3 రెగులేటర్లు.

(5) 7-6-340 మైలు వద్ద ఒకటి 14-4-400 మైలు వద్ద ఒకటి మొత్తము రెండు డ్రాప్సు.

2. ప్లానులు, షెడ్యూళ్లు వగైరాలతో గల నిర్ణయింపబడిన టెండరు ఫారము 1 టికి రు. 1 టికి 0-0-8 వంతున అమ్మకపు పన్నుతో కలిసి రు. 17-13-0 వంతున (పై పనుల కన్నింటికి) 20-2-55 నుండి 5-3-55 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో యెప్పుడైనను చెల్లించి, దరఖాస్తు చేసి, సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసు మేనేజరుగారిద్వారా పొందవచ్చును. పై తెలిపిన తేదీల తరువాతి ఫారములకుగాను పంపబడు దరఖాస్తులు నిరాకరింపబడవచ్చును. టెండరులకుగాను చెల్లించిన సొమ్ము తిరుగు యివ్వబడదు.

3. పై పనుల కన్నింటికి టెండరు వెంట ధరావతుగా చెల్లించవలసిన మొత్తము రు. 4,600/-

4. కంట్రాక్టు ఫారము-K2. అనంతపూరు, 16-2-55. } సీ. శేషావతారం, సూపరింటెండింగు ఇంజనీరు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

కొన్ని పనులలో టీ వగైరాలు అమ్ముటకు కంట్రాక్టు:-

క్రింద వివరించబడిన స్టేషనులలో, ఆయా స్టేషనుకు యెదురుగా చూపబడిన సంవత్సర లైసెన్సు ఫీజులు చెల్లించి, టీనీరు, చిల్లర తినుబండారములు విక్రయించుకొనుటకు సీలువేసిన దరఖాస్తులు కోరబడుచున్నవి. పై కంట్రాక్టు ప్రారంభములో మూడు సంవత్సరముల కాలము వుండగలదు.

రాజమండ్రి, కటకం, పూలేశ్వర్, బల్లిచర్, ఖర్సా, వార్సా, హుల్ జంక్, అకల్తారా, కిత్తి, ఖాంగ్ పారా,-ఈ స్టేషనులకు ఒక్కొక్కటికి ప్రతి సంవత్సరము చెల్లించవలసిన ఫీజు మొత్తము.....రు. 500/-

పభిగోపాల్,-సంవత్సరమునకు చెల్లించవలసిన ఫీజు..... రు. 600/-

ద్రుగ్, కిర్సాడో, ఉప్రుర్, ఖరియార్ రోడ్డు, కేంగ-ఒక్కొక్క స్టేషనుకు ఒక్కొక్క సంవత్సరమునకు చెల్లించవలసిన ఫీజు..... రు. 750/-

రాజ్ నందగోన్, సీయోని, కామటీ, బందారరోడ్డు, టిటిలాగర్,-ఒక్కొక్క స్టేషనుకు ఒక్కొక్క సంవత్సరమునకు చెల్లించవలసినఫీజు...రు. 1,000/-

మెరకుంజేలి, అసుపూర్, రూపా,-ఒక్కొక్క సంవత్సరమునకు ఒక్కొక్క స్టేషనుకు చెల్లించవలసిన ఫీజు ..... రు. 1,500/-

చిందార్వారా-సంవత్సరమునకు చెల్లించవలసినఫీజు.....రు. 2,000/-

కానిపూరు-సంవత్సరమునకు చెల్లించవలసిన ఫీజు ..... రు. 4,000/-

పూరి-సంవత్సరమునకు చెల్లించవలసిన ఫీజు ..... రు. 6,000/-

పై పేరుకు లన్నింటికి యితర షరతులు సమానము. కాండిషీకులకు, రిజిష్టరు కావాడిన కోఆపరేటివ్ సొసైటీలు, స్థానికముగా యీ వ్యాపారము చేయువారు, వీరి దరఖాస్తులకు ప్రత్యేకత చూపబడును. కంట్రాక్టు షరతులు, నియమములలో వంతికము పెట్టి, సదరు ఫారమును, కంట్రాక్టు దరఖాస్తుకు జతపర్చి పంపవలెను, వీనితో తమ స్థితినిగూర్చిన డాకుమెంటరీ సాక్ష్యములూడా పెప్పవలసియున్నది. ఈ కంట్రాక్టు షరతులు, నియమములు కాపీ 1 టికి రు. 3/-స్వయముగా చెల్లించి పొందవలెను లేదా మనియారరుద్వారా రు. 2-8-0 చెల్లించి, సూపరింటెండెంటు కేటరింగు, ఈస్టర్న్ రైల్వే, 11, గార్డన్ రీచి రోడ్డు, కలకత్తావారి నుండి రిజిష్టర్డు పోస్టుద్వారా పొందవచ్చును.

కేటరింగు సూపరింటెండెంటువారి ఆఫీసుముందు పెట్టి యుంచబడియుండు పెట్టెలో దరఖాస్తులు వేయవచ్చును. లేదా తిరుగు జవాబు రశీదుతో కవరు మీద ".....స్టేషన్ నందు టీ స్టాల్ కంట్రాక్టుకు దరఖాస్తు" అని వ్రాసి, క్రింది అడ్రసుగల (సూపరింటెండెంటు కేటరింగు,) వారి పేర 1955 ఫిబ్రవరి 28 వ తేదీ మధ్యాహ్నం 2 గం॥లలోగా వారికి చేరగలట్లు పంపవలెను. ఒక్కొక్క స్టేషనును విడివిడిగా టెండర్లు పంపవలెను.

ఏ దేని ఒక టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని, యెట్టి కారణముతు తెలుపక నే నిరాకరించు అధికారము రైల్వే అడ్మినిస్ట్రేషన్ వారు రిజర్వు చేసికొనియున్నారు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

క్రీడారంగం

ఆంధ్రాబిలియర్డ్స్ పోటీలు

ఏలూరు, ఫిబ్రవరి 16: స్థానిక ఏలూరు క్లబ్బువారి ఆధ్వర్యాన్ని 24 వ జనవరినుండి 12 ఫిబ్రవరివరకూ జరపబడిన ఆంధ్రాస్టేట్ బిలియర్డ్సు అండ్ స్నూకర్ ఓపెన్ ఛాంపియన్ షిప్పు టూర్నామెంట్సులో ఫైనలు పోటీలలో, బెంగుళూరు హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్టు ఫ్యాక్టరీకి సంబంధించిన శ్రీ టి. ఏ. సెల్వరాజుగారు బిలియర్డ్సులోనూ, స్నూకరులో నూ కూడా విజయం పొందారు. బిలియర్డ్సు పోటీలో, వారు హైదరాబాదు వాసి వ్యుత్పత్తిగల జి. యిరాదత్ అలీగారిని ఓడించారు. సెల్వరాజుగార్కి 2607 పాయింటులు ఇరాదత్ అలీగార్కి 1841 పాయింటులువచ్చాయి పోటీ 2 గోలులు మొత్తం 8 గంటలకాలం జరిగింది ఈ పోటీలో పెద్దలేకు సంపాదించిన గౌరవంకూడా సెల్వరాజుకే దక్కింది. వారు 148 పాయింట్లు బ్రేక్ సంపాదించారు. స్నూకర్ పోటీలో శ్రీ సెల్వరాజుగారు విశిష్టపుట్టం మెడికల్ కాలేజి విద్యార్థిని ఓడించారు. పోటీ ఫలితాలు 72-19, 61, 35, 70-23, 52-36, 66-36

సూకర్‌లో అందరికన్న పెద్ద బ్రేక్ సంపాదించి బహుమతి 27 పాయింట్లతో జి. ఎస్. ఎస్. మూర్తి గార్కి దక్కినది.

పోటీల అనంతరం జరిగిన సభకు జిల్లా జడ్జి శ్రీ జి. వాగిరెడ్డి గారధ్యక్షత వహించారు. సెంట్ థెరిసా కాన్వెంటులకళాశాల ప్రధానోపాధ్యాయిని కుమారి డి. సావిత్రిగారు పోటీలలో గెల్చినవారికి బహుమతులు యిచ్చారు. అనంతరం తేనీటివిందు జరిగింది.

(స్వ. వి.)

నేషనల్ కుస్తీపోటీలు

జబల్పూర్, ఫిబ్ర 17: నేషనల్ క్రీడా ప్రారంభమయిన జాతీయ కుస్తీ ఛాంపియన్ పోటీలలో మొత్తం 31 పోటీలు-తొలి రౌండ్ పోటీలు జరిగినవి.

ఆంధ్ర టేబుల్ టెన్నిస్‌లో శ్రేణులు

గుంటూరు, ఫిబ్రవరి 17: ఆంధ్రా టేబుల్ టెన్నిస్ సంఘంవారి అందజేసిన ప్రకారం ఈ విడు ఆంధ్రరాష్ట్రంలో ప్రథమస్థానం పి. వి. భుజంగరావుకు లభించింది. వి. వరసింహస్వామి, ఎ. రాధాకృష్ణమూర్తి, ఆర్. కె. వి. రమణశాస్త్రి, వి. పాంబశివరావు, సి. ఎస్. ఆర్. ఆంజనేయులకు వరసగా తరవాత స్థానాలు ఇవ్వబడ్డవి.

మదరాసు దరలు

మదరాసు, ఫిబ్రవరి 16:

బంగారు-పండి నేటి మధ్యాహ్నం 1 గంటకు వరకు 1-కి ఎడ్వరుబొమ్మ పేట్టాబంగారం తులం రు. 60-10-0

పుట్టాబంగారం తులం రు. 98-8-0

నూప బంగారు

పసుపుపండి తులం 100 కి రెడి రు. 166-0-0

చిల్లర ధర రు. 1-11-0

వెండి

(581 పా॥ 1-కి ఎక్సుబోస్టా గిడ్డంగులు మెషిన్-సేల్సుటాక్సుతో సహా) రు. 102-0-0

వెండిపగసూపా ఎక్సు పెల్లర్ బిలో 3% (500 పా.) రెడి చిల్లరధర రు. 208-0-0

ఫిబ్రవరి 209-0-0

మార్చి 210-0-0

కొకొయనూపా (87½ పాసులు)

అంబుమూర్కు రు. 26-4-9

ఎం. ఎస్. బ్రాండ్ డిబ్బా 26-4-9

రాజా రు. 25-8-9

ఆముదం

తిరుపత్తూరు (500 పా) రు. 145-0-0

పందదార

జర్మనీ (228 పా॥) 81-4-9-81-12-9

మొండ్యా (2 క్యాట్స్) 87-0-9

ప్యారీ (2 క్యాట్స్) 88-0-9

న్యూయార్క్ దూది

మార్చి వాయిదాధరలు

న్యూయార్క్, ఫిబ్రవరి 17.

న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభి ధర 34.38.

నేటి ముగింపు ధర 34.27.

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(కొత్తూరి సీతయ్య కొటు)

హైదరాబాద్, ఫిబ్రవరి 18:

పసుపుపల్లా	110-150
పెసలు	23-0-0-25-0-0
కందులు	20-8-0-23-0-0
మినుములు	29-0-0-32-0-0
ఉలవలు	17-4-0-18-0-0
లంకలు	12-8-0-12-12-0
కందిపప్పు పెద్దది	81-33
కందిపప్పు చిన్నది	20-7-0-26-8-0
పెసరపప్పు	32-0-0-36-0-0
పెరుశెనగపప్పు	22-0-0-30-0-0
మినప పప్పు	47-0-0-48-0-0
ఆముదాలు	28-0-0-28-7-0
చింతపండు	27-0-0-36-0-0
మిర్చి	70-0-0-115-0-0
కుసుమలు	26-27-12-0
ధనియాలు	5-8-0-6-5-0
ఆవాలు	
ఉర్లగడ్డలు	7-0-0-10-0-0
నువ్వులు	50-0-0-61-4-0

రేడియో

ఆదివారం, ఫిబ్రవరి 20

విజయవాడ

ఉ॥ 6.55 స్వాగతం 7 తెలుగువా. 7-15 మద్రాసు బి బలె 7-30 ఎ. బలె 8 ఆంగ్లమువా.

మ॥ 1 మద్రాసు బలె 1-30 ఎ. బలె 1-40 హిందీ వా. 1-50 తెలుగువా. 4 బొమ్మరిల్లు శివరాత్రి (నాటిక) హిందూ హైస్కూలు విద్యార్థులు (గాంధీనగర్) యువకుల (పిలలు పాటల నాటిక) రచన జి. హనుమంతరావు. బాలభారతి సభ్యులు బలివిలి రూపకం. గవర్నర్ పేట మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు.

సా॥ 5-30 కె. కణన్ వీణ 6 గీతావళి ఎం. దురాప్రసాద్ 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 హరికథ 7-30 పండిట్ రవిశంకర్ సితార్ (సంగీ. కి.) 8 టి. సత్యనారాయణ 8-30 బలిలిన్ యుగళగీతము నిలయ విద్వాంసులు 9 ఆం. వా. 9-15 గీతావళి ఎం. దురాప్రసాద్ 9-30 రసమయి 9-45 వాద్యసంగీతం (రి) నాదస్వరం 10 ప్రసారసమాప్తి.

మద్రాస (ఎ)

ఉ॥ 6.55 స్వాగతం 7 వాద్య సంగీతం 7-15 తిరుప్పావై వా. 7-30 ఉదయగానం (రి) 8 ఆం. వ

సాహిత్యవేదిక

నిర్మాణాత్మక భావనావశ్యకత

ఆర్యా, మీ సాహిత్య వేదిక పై మేము స్ఫురింపజేయును. ఎంతో తీవ్ర ఆంధ్రరచయితల బాధ్యతలను గురించి భావములనైనను శబ్దాచ్ఛాయల యాశ్రయ మూలలంకరంగా చర్చించుట కవకాశము ముచే పరువర్తించగలదు. ఆ శబ్దమును కలుగజేసిన, చేయుచున్న మీరు కా గిలుకరించి గిలుకరించి కరుకెక్కించు హృదయ పూర్వక ధన్యవాదములు. ను. ఆ కరుకు భావోద్వేగసోపారకము. ఇందు మూలంగా యనేక మంది రచ కవికౌశ్యములో బలె బీజము లో యితలు తమ కలములకు పదును చెట్టడం కలకోళము జరిగింది. ఆ వాడి కలములతో ఖండిం చదలపిన విషయాలకు బదులు కొందరు రచయితలు అప్రస్తుత విషయాల మీద గించును. సంఘము, మతము, ఆ చా పూడ వాడిచేస్తున్నట్లు కనిపిస్తుంది. రము మూరిపై కవిత్వము మూరిపడి. శ్రీ శ్రీ లేఖలోని విచారాప్పదమయిన రాజుల కథలకు బదులు పేదల కథలు సంగతులు, అహంభావ పూరితమయిన రాయవలెనని సిద్ధాంతము ప్రబలెను. మాటలు, భారత జాతిని తక్కువజేసిన అ కథలు కేవల మంగములుగ గాక అం పలికిన పలుకులు తీవ్రంగా గర్జించ గులుగా రాయవలయునని సలహా వలసింది. కాని విమర్శించదగాని కేగి లూహించిరి. ఇట్లు వ్రాయుటకు పెను న యీదుమారంలో సహోకవియయిన కటి ఛందస్సులు పనికిరావు. నూతన శ్రీ శ్రీ కవిగా ఒక రూపులు కవితం ముగా ఛందస్సును నిర్మించవలెను. టే కూడ తక్కువ స్థానమి వ్వ బడు శ్రీ శ్రీ దాని నిర్మాణములో కృత తూండడం చూస్తుంటే నిజంగా ఆ కృత్యుడయినవాడు" అని సుప్రసిద్ధి కవి వ్యక్తి కంటె కవితకే ఎక్కువ అపచా తా విమర్శకులు శ్రీ పాట్లపల్లి సీతా రం జరుగుతుందేమో అనిపిస్తుంది. రామారావుగారు శ్రీ శ్రీ కవిత్వాన్ని "ప్రజాస్వామ్యముందని తోచినట్లుగా స్తుతించారు. (చూ. భారతి, మార్చి లంగీకినట్లు ప్రాసిన ప్రతి పదము, 1952) ఒకప్పుడు ఒక పారస్వత సభ ప్రతి వాక్యము అభ్యుదయ కవిత్వ లో ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయ మేనా?" అని ఒకరు, "మన సాహిత్య పు ప్రొఫాన్సర్‌న్నూ, ఆంధ్ర కాం రంగంలో కొన్ని రచనలకు తప్పడు గ్రెసు సంఘపుటధ్యక్షులున్నూ అయిన విలువలు ఏర్పడినై. మంచి రచన శ్రీ విజవాడ గోపాలరెడ్డిగారు శ్రీ లెన్నో వుండగా ఎందుకూ పనికిరాని శ్రీ ని గురించి చెబుతూ "శ్రీ శ్రీ కవి సైత్త, రెండోరకపు కవిత్వము ముందు యేగారు మహాకవి కూడా. ఆయన కవిత్వం హృదయాన్ని దూసుకు పనికి రాని కవిత్వం పోతుంది. ఆయన శబ్దాలతో వాట్యాం పోతుంది." అని మరి యొకరు, "నీవా చేయిస్తాడు" అని ప్రస్తుతించారు. చాల మీద పదాలల్లే నీరసపు కవులు "ఇంకా రాత్రి టీకట్లో-లాకం, నిద్ర ముందుకొచ్చారు" అని ఇంకొకరు... లో భయంకర స్వప్నాలు కంటూ ...ఈ రకంగా శ్రీ శ్రీ కవిత్వంపై దీవనగా పలవరించే సమయాన ఉపా ధ్వజ మెత్తడం జరిగింది. ఇదంతా ఆక గనువాన్ని గుర్తించి స్వాగతి మి చ్చే లింపు చేసుకుంటే కళకళ బొరకే వైతాళికుడు. అందరి బాధను తనలోప న్నుటుగానుకుంటా కళను (యిచ్చట కలిపినను) ఇతర ప్రయోజనాలకు కంపిస్తే అకంపనకు మాటల రూపాన్ని (ముఖ్యంగా రాజకీయ ప్రయోజనము యిచ్చడం అతనికే తెలుసు. మాటల్ని నకు) వుపయోగించుచుండుటవల్ల కలి కత్తులుగా, యీటెలుగా, మంటలుగా గిన దుష్ఫలితమునుకంటా. కళాతేని మార్చడం అతనికే చాతనవును. ఆయన ఒక గొప్ప తిమయిన స్థానములో వుండి పద్యాలు చదువుతుంటే-ఇని మాటలు ప్రజలనే గౌరవింపబడ వలయును. బాధలు, యుద్ధాలు అతని హృదయం అంతేగాని అలవిమీరి అతని హృదయం లోంచి మన హృదయంలోకి నేరుగా లోంచి మన హృదయంలోకి నేరుగా పంపిన వుత్పాదకాలు, లెక్కలు కాలువల నిపిస్తుంది. తెలుగు కవిత్వాన్ని ఖం డించి, దీవించి, పూగించి, కాపించి, రక్షించే శక్తి అతనిది" అని వు గడిం చాడు చెలం. శ్రీ శ్రీ మహాప్రస్థానా నికి పీఠికవ్రాస్తూ. మన ప్రఖ్యాతాంధ్ర కవులంతా శ్రీ శ్రీ సిద్ధాంతాలతో ఏకీభవించక పోయినా ఆయన కవితా ప్రాశస్త్యాన్ని ప్రశంసించిన వారే గదా!

ఇట్టి స్థితిలో యీ సాహిత్య వేదిక పై పాల్గొను రచయితలందరను నేను ముఖ్యంగా కోరేదేమంటే ఆయన ఆంధ్రపత్రికా సంపాదకులకు వ్రాసిన లేఖలోని విషయముల నెలికొని అని ప్రజాస్వామ్యపు మనుగడకొంత ప్రమా దములో అందుల్లేఖించిన భావములు మన జాతీయతినెంత ఖండించి పరచు మున్నవో మొదలను పంగతులను సోదా హరణంగా విమర్శించుచూ నిర్మాణ యుక్తంగా వుండేటట్లు చూడండి. అంతే గాని ఆ పరస్పర భావ సంఘర్షణవల్ల వుద్భవించిన వేడిలో శ్రీ శ్రీ కి గల కవితో ప్రతిభను కరిగించ వద్దని, అట్లు చేయు మొదలిడితే నేను పైన మన వి చెప్పినట్లు ఒక సిద్ధాంతానికి, ఒక రాజ కీయపార్టీకి, ఒక మతానికి, ఒక కులా నికి చెందిన వ్యక్తి యితర విషయం గా ఎంతటి ప్రతిభావంతుడు, ప్రజ్ఞా ధురీణుడయినప్పటికీ లోకం దృష్టిలో నిరర్థకుడుగా కనిపించే ప్రమాదముందని గ్రహింద ప్రార్థన.

వేలంటి, కనకరామబ్రహ్మం
పట్లూరు

ప్రచార కవిత్వాన్ని నిరసించాలి

ఆర్యా, మీపత్రికలో అనుదినం ప్రచురితమవుతూవున్న సాహిత్య వేదిక పాఠకులకు అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించుటకు నేందుకు ఎలాతోడ్పడు తున్నదీ గమనిస్తూ నేవున్నాను. రచ యితకు రాజకీయాభిప్రాయాలుండ వచ్చునా అనే ప్రశ్నకు జాక్‌తో చిన సమాధానం వ్రాస్తున్నాను.

రచయితకు రాజకీయాభిప్రాయా లుండవచ్చును. కాని యఫ్. ఎ. పాటర్ చెప్పినట్లుగా, రచయిత తన భావుకతద్వారా రచన చేస్తాడు గాని తన అభిప్రాయాలూ నమ్మకాలూ - వీటిద్వారా కాదు. కవితలో ప్రధాన స్థానంవహించేది కవి భావనా బలం గానీ అభిప్రాయాలుకాదు. ఒక కవి అభిప్రాయాలు ఎంత అవకతవకగా వున్నా, అతని భావనా బలం అమో ఘంగా వుండవచ్చును.

అయితే కమ్యూనిస్టు కవులు ఈ విషయం ఒప్పుకోరు. వారికి అభి ప్రాయాలే కవితా స్వరూపాన్నిధరి స్తాయి. మూఢవిశ్వాసం. వారిని ఒక్క విధంగా కొనసాగించును తద్వారా ఉద్రోన్మత్తులమైనసాహిత్యవాతావరణము పుట్టుకొస్తుంది. ఇదంతా ఆ కవి తనకు లభించినదానితో (పలు కు బడి, వ్యాప్తి) పంతో షించాలి. అలాకాక యింకా ఎక్కువ ఆశించిన చాటుగా చెయ్యిజాపవలసి వస్తుంది. అంటే యేదో రాజకీయపార్టీ వాదము ను ఆధారాగా తీసుకొని ఎలక్షన్ ఏజం టు వలె వ్యవహరిస్తాడు. ఇక్కడే మహాప్రమాదము. ఇక్కడినుంచే సాహి త్య జగత్తునుంచి 'మహాప్రస్థానం' చేస్తాడు.

శ్రీ పి. వి. సుబ్బారావుగారు మధ్య తరగతిని ఆధారంచేసుకొని సాహిత్య ప్రమని పురోగించమన్నారు. దీని భావము వర్గపోరాటాన్ని సమర్థించు తున్నట్టున్నది. వర్గకలహము మీదనే అభివృద్ధి ఆధారపడినట్టు కనిపిస్తోంది. కాదు. సాహిత్యమువకుగాని రాజకీయ ములకు గాని వ్యక్తే మూలాధారము. వ్యక్తిసౌభాగ్యమే పరమ లక్ష్యము. రాజకీయములు వ్యక్తిస్వేచ్ఛ, వ్యక్తి సౌభాగ్యము కాంక్షించేవిగాను అందు కు నిరంతరము ప్రచారము చేసేవిగాను ఉండవలెను. సాహిత్యము చేయు ప్రబోధముకూడ యిదే. మానవుడు యొక్కడికో తనగమ్యస్థానము చేర వలసి యీ రైల్వే జంక్షన్ (ఈప్రపం చములో) లో బసచేసేవ్యక్తి కాదని సాహిత్యము ప్రబోధము చెయ్యాలి. తనభాగోగులు తీర్చి దిద్దుకొనేది తనే వనేది మానవునికి ప్రబోధము చేసే బాధ్యత నేటి రాజకీయవేత్తదిమీద, సాహిత్యవేత్తదిమీద పరిపూర్ణముగానే ఉన్నది. మానవుని ఈవాటి సుఖప్రా పస్థనుండి మేల్కొలిపి ఆతనిలోని నిర్మాణశక్తులను ప్రస్ఫుటించేటట్టు చేయడమే యీ యిరువురి పరమావధి. నేటి యీ రాజకీయ సంపలములలో ఎక్కువ రాజకీయవేత్తలు పక్షపాతులు కనుక యీ కార్యభారము సాహిత్య వేత్త మీదనే యొక్కువ ఉన్నది. అతడే నిజమయిన పక్షపాతరహిత రాజకీయవేత్తను సృష్టించగల సమ ర్థుడు. అయితే సాహిత్యవేత్త తన సాహిత్యవేదికనుండి, కళాపీఠమునుండి దిగజారరాదు. అవి వ్రాసిన కవి కవి శ్రీ శ్రీకాదు. సాహిత్యోపాసికి, సాహిత్య సేవికి ఒక ప్రత్యేకమైన టెక్నిక్ వుం టుంది. దానిద్వారా నే తనప్రబోధము చేస్తాడు. ఈ టెక్నిక్ సాహిత్యకు లందరికీ ఒకేమాదిరిగా ఉండదు. హార్డీ, గాల్సవర్దీ, షా, సోమింగ్వ, కాళి దాసు, భవభూతి మొదలైన వారందరు సాహిత్యసేవులే. కాని ఒక్కొక్కరిది ఒక్కొక్క ప్రత్యేకమైన టెక్నిక్. దానిలోనే సాహిత్యద్రష్ట యొక్క మాకికమైన ప్రతిభ బహిర్గతమవుతుంది. కవి వకట్లు వ్రాసేవాడు కాదు.

ఈమధ్య గుంటూరునుంచి శ్రీ జి. వరదారిగారు ఆంధ్రపత్రికలో సాహి త్య చర్చలు పలిపేవారి నందరిని వొక చోట సమావేశపరచ బోతున్నట్లు వ్రాశారు. సాహిత్యకులందరు వొక చోట సమావేశ మవుటలో ప్రమాద మేమి లేదు. ఒకరి అభిప్రాయములు మరియొకరు గ్రహించే అవకాశము కూడా లభించుతుంది. కాని ఏకార్మిక యూనియను మాదిరిగానో కొన్నితీర్మా నములు చేసి వాటిని అమలుజరపా లంటే చాలా ప్రమాదము. అప్పుడు "అభ్యుదయ సాహిత్యము" ప్రవని స్తుంది. కప్పగంతు సత్యనారాయణ,
విజయవాడ.

భారతీయాత్మ కలవారితో ఏకీభావం

అయ్యా,

ఒక రచయిత లక్ష్యాలలోను, శ్రీ అవధానిగారి అభిప్రాయాలలో నూ తూ. చ. తప్పకుండా ఏకీభవించిన వందలకొలది రచయితలలో నేనూ ఒకడనుగా తెలుపుకుంటున్నాను. నేనే కాదు, ఏమాత్రం సంస్కారం-జాతీ యత-భారతీయాత్మ కలిగినవా డెవ్వ డైనప్పటికి వారి అభిప్రాయాలను కాదనడానికి వీలుండదు. అలా కాదంటూన్న ఒకరిదరి రచయితల విచిత్ర చిత్తవృత్తికి విస్మయుడి నాతున్నాను. ముఖ్యంగా, వారు సైతం రచయితలు కావడమే నా విస్మ యానికి కారణం. ఈ విస్మయం నా కిప్పుడు కలిగింది కాదు. విశ్వనాథాది కవులు బూర్జువా కవులుగా ప్రచార మవుతున్నప్పటినుండీ ఉన్నదే. ఆ మహానుభావులు, "ఒక రచయిత విజాయకుని బొజ్జలో తేలు కథలాగా, ఉన్న విషయాన్ని బయటపెట్టే, రచ యితల బాధ్యతలను పాఠకుల కర్థముం దుంచారు. 'అభ్యుదయం"లోని బండారాన్ని బయటపెట్టారు. ఈ "అభ్యుదయ" వాదులకు అతివాస్తవం తప్ప వాస్తవం పనికిరాదు. ఈ సందర్భంలో మహామహకాళాన్ని కల్పించి రచయితల బాధ్యతలను వ్యక్తీకరిస్తూ, ముఖ్యంగా, రచయితలలో ఆత్మవిశ్వా సాన్ని పెంపొందిస్తూ, ఈ తమసాహిత్య నిర్మాణానికి ప్రోత్సాహపరచి మాకి నోత్తేజాన్ని కలిగించిన "ఆంధ్ర పత్రిక"కు నా జోహార్లు.

గుడివాడ, ఫిబ్రవరి 15: నియం తృత్వ కార్యవ్య విధానాల సవలంబించే కమ్యూనిస్టులను ఎన్నికలలో నోడించు గుడివాడ ద్విసభ్య నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి శ్రీ అడ్డుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కాంగ్రెసు అభ్యర్థి వేముల హర్షయ్యగారలను గెలిపించవలసినదిగా గుడివాడ నియో జక వర్గంలోని రామవరపాడు గ్రామం లో నిన్న జరిగిన సభలో శ్రీయుతులు బలసు విశ్వేశ్వరరావు, ఎన్. వి.ఎస్. ప్రసాదరావుగారలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సభకు బొడ్డపాటిలక్ష్మీసుబ్బా రావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు విశ్వేశ్వరరావు, ప్రసాదరావుగారలు ఐక్యకాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను వివరించి, ప్రజా స్వామికంగా నమ్మకంలేని కమ్యూ నిస్టులను ఓడించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఐక్యకాంగ్రెసు అభ్యర్థి వేముల హర్షయ్య, స్వతంత్రఅభ్యర్థి అడ్డుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు గారలను గెలిపించవలసిన అవసరం వివరిస్తూ అధ్యక్షుడు ప్రసంగించారు.

ఈ సభకు కొమరవోలు, తటవర్రు, పీపూడి, చిరిచింతల, నూజెళ్ళ మొద లయిన గ్రామాలనుంచి కూడా ప్రజలు వచ్చారు.

ఎన్నికల ప్రచారానికిగాను శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రావుగారు నిన్న రామవరపాడువెళ్ళి యింటింటికి తిరిగి వోటర్లను కలుసుకొన్నారు. ఈప్రచా రంలో శ్రీ పర్వతనేని భూషయ్య మొదలయిన పెద్దలుకూడా పాల్గొ న్నారు.

గుడివాడ ద్విసభ్యనియోజకవర్గంలో యీనెల 27-వ తేదీ పోలింగు జరుగు తుంది. శ్రీయుతులు వేముల హర్షయ్య అడ్డుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రా వు గారల తరపున ప్రచారం చురుగుగా జరుగుతున్నది.

రామవరపాడులో పైన వివరించబడిన సభ జరిగిన తరువాత మొదటనూనూ బాలాజీ దళంవారు బుర్రకథ కాలక్షేపం జరి పారు. ఆ దళంవారికి తటవర్రు గ్రామ స్థుడు కొండపేటి బ్రహ్మయ్యగారు విడు భూషణులు బహుమానంగా నిచ్చారు.

రాజోలు ద్విసభ్య నియోజకవర్గం

ఐక్యకాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి వివిధవర్గాల అవిరళకృషి

రాజోలు, ఫిబ్రవరి 15: తూర్పు గోదావరిజిల్లారాజోలు ద్విసభ్య నియో జకవర్గంలో ఐక్య కాంగ్రెసు అభ్యర్థులు అపలబులిపామ్ము, పాములప్రకా శరావుగారల తరపున ప్రచారం చురు గాగాజరుగుతున్నది. యువకులు ఒక జట్లు జట్లుగా పైకిళ్లిమీద గ్రామాలకు వెళ్లి సమధికోత్సాహంతో కాంగ్రెసు తర పున ప్రచారంచేస్తున్నారు.

ప్రచారవిధికి విరామాలు ఇవ్వడం ద్వారానూ, పోలింగురోజుకు కావల సిన యేర్పాటు చెయ్యడంద్వారానూ ఐక్యకాంగ్రెసు విజయానికి ప్రజలు కూడా కాయకష్టులాకృషిచేస్తున్నారు.

తాలూకాకేంద్రమైన యువసంఘం వారు తాలూకా కాంగ్రెసు యాజ మాన్యమున తమ సంఘీయులలో ఐక్య కాంగ్రెసు అభ్యర్థుల తరపున ప్రచా రంచేస్తున్నారు. ఈ ప్రచార కార్య క్రమంలో శ్రీయుతులు పి. సూర్య నారాయణ, వి. వెంకటరత్నం, కె. పద్మాలు, కె. శ్రీరామకోటి, ఎమ్. వెంకన్న, పి. హెచ్. వీరన్న మొద లయినవారు సమధికోత్సాహంతో పాల్గొంటున్నారు.

రామరాజులంక, దిండి గ్రామాల లోని హరిజనులూ యువకులూ గత సంవత్సరంనుంచీ కాంగ్రెసు తరపున చురుగా పనిచేస్తున్నారు. కమ్యూని స్టుల మోసప్రచారంలోని కిటుకులకు ప్రజలకు వివరిస్తున్నారు. తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఈ యువకులు గ్రామాలలో "ఎన్నికలభారతం" మనే ప్రదర్శనద్వారా కాంగ్రెసును గెలి పించవలసిన అవసరాన్ని కోటర్లకు తెలియజెపుతున్నారు.

రాజోలు, కడలి, నుంజవరం, రామ రాజులంక, మోరి, నగరం మొదలయిన గ్రామాలలో ఈయువకులప్రదర్శనలు జరిగినవి. ఆయా గ్రామాలలో జరిగిన సభలలో శ్రీయుతులు రుద్రరాజు రామ లింగరాజు, నున్న వారాయణరావు, ఎమ్. విశ్వనాథంగారలు కమ్యూనిసుల నియంతృత్వ విధానాలను విమర్శించి ఐక్యకాంగ్రెసును గెలిపించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ ప్రసంగించారు. మొత్తంమీద ఈ నియోజకవర్గంలో ఐక్యకాంగ్రెసు అభ్యర్థుల విజయావ కాశాలు ఎక్కువగా కనిపిస్తున్నవి. ఈ నియోజకవర్గము ఈ నెల 27 న పోలింగు జరుగుతుంది.

అల్లూరులో ఐక్య కాంగ్రెసు ప్రచారం

నందిగామ తాలూకా గ్రామాలలో సభలు

నందిగామ, ఫిబ్రవరి 14: ఆంధ్రలో జరిగే ఎన్నికలలో ఐక్య కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించి సుస్థిర ప్రజా స్వామిక ప్రభుత్వాన్ని యేర్పాటు చెయ్యడానికి జరగవలసినదిగా నందిగామ తాలూకా అల్లూరుగ్రామంలో ఇటీవల జరిగిన సభలో హైద్రాబాద్ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి గారు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. శ్రీయుతులు కీలం సిద్దారెడ్డి, చేబ్రోలుగోపాలరెడ్డి మొదలయినవారుకూడా రంగారెడ్డిగారి తోపాటు ఈ సభకు వచ్చారు. అదిరాజు సీతారామమూర్తిగారు సభకు అధ్యక్షత వహించారు. అల్లూరు కాంగ్రెసు సంఘం అలూరు వెంకటేశ్వరరావుగారు మంత్రి రంగారెడ్డిగారికి స్వాగతపత్రం సమర్పించారు. సుధీర తాలూకాలో కట్టెలయేటికి ఆనకట్ట నిర్మించే విషయం గురించి తగు శ్రద్ధ వహించవలసినదిగా అభ్యర్థించుతూ ఒక విజ్ఞప్తి సమర్పించారు. ఆ విషయం గురించి తగు చర్యలు తీసుకొంటానని హైద్రాబాద్ మంత్రి రంగారెడ్డిగారు తమ ప్రసంగంలో అన్నారు. ఆంధ్ర లో జరుగుతున్న ఎన్నికలలో ఐక్య కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసి నదిగా ప్రజలను అభ్యర్థించారు. జాలాది వెంకటస్వామిగారి కృతజ్ఞతాభి వందనలతో సభ ముగిసింది.

ఆగ్నేయాసియా రక్షణ ఒప్పందం

సింహళం చేరదని కొటెలవల ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 18: సింహ ళం ఆగ్నేయాసియా ఒప్పందం లో జేరుతుందన్న వార్తలను ప్రధాని కొటే లవల నేడిక్కడ ఖండించారు. దాం లో జేరటంవల్ల తమకు జరిగేదేమిటి అని ఆయన ఈ వార్తల విషయమై ప్రశ్నించిన విలేఖరులను ఎదురుప్రశ్ని వేశారు.

'హింసావిధానాలపార్టీని ఎన్నికలలో ఓడించండి'

పోలవరం నియోజకవర్గంలో ప్రచారం

పోలవరం, ఫిబ్రవరి 16: హింసా త్మకమైన నియంతృత్వ విధానాల సవ లంబించే స్వార్థపరులయిన కమ్యూనిస్టు లను ఎన్నికలలో ఓడించి పోలవరం నియోజకవర్గ ఐక్యకాంగ్రెసు అభ్యర్థి పు సు లూరి కోదండరామయ్యగారిని గెలిపించవలసినదిగా స్వరాజ్య ఆశ్ర మంలో నిన్న జరిగినసభలో డాక్టరు హీరాంరాజు, శ్రీయుతులు అల్లూరి బాపిరాజు, చదలవాడ పిచ్చయ్యగారలు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. సభకు డాక్టరు హీ రాం రాజుగారు అధ్యక్షత వహించారు.

చదలవాడ పిచ్చయ్యగారు కమ్యూ నిస్టు సిద్ధాంతములను తీవ్రంగా విమ ర్శించి, కేవలం హింసామయమైన ఈ పార్టీ అభ్యర్థిని ఓడించి కొండలాంతుల అభ్యున్నతికి పేదవారి సముద్ధరణకూ అవిరళకృషి చేస్తున్న ఐక్యకాంగ్రెసు అభ్యర్థిని గెలిపించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఐక్యకాంగ్రెసు అభ్యర్థులను గెలిపించి సుస్థిర ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొల్పుకోవలసిన అవసరం వివరించుతూ శ్రీయుతులు అలూరి బాపిరాజు, డాక్టరు హీరాంరాజు, పుసులూరి కోదండ రామయ్యగారలు ప్రసంగించారు. ఈ నియోజకవర్గంలో యీ నెల 23 వ తేదీన పోలింగు జరుగుతుంది.

ఆంధ్ర హైకోర్టుకు కొత్త జడ్జి

యస్. డి. కృష్ణారావు గారి నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: జిల్లా అండ్ సెషన్సు జడ్జి యస్. డి. కృష్ణారావు గారు ఆంధ్ర హైకోర్టు న్యాయ మూర్తిగా నియమింపబడినట్లు హోం వ్యవహారాల మంత్రివర్గ ప్రకటన ఇవాళ ఇక్కడ వెలువడింది.

వీరు 21-వ తేదీ సోమవారం ఉద యం 10.45 గంటలకు పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారని మా గుంటూరు విలేఖరి తెలుపుతున్నాడు.

బ్రిటన్ అమెరికా వైఖరిలో భేదం

లండన్ రాజకీయ వర్గాల భావన

లండన్, ఫిబ్రవరి 17: నైనాకోస్తా లోని ఇతర ద్వీపాలను ఖాళీచేయ డానికి అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డలెస్ ప్రతికూల భావా న్ని ఎక్కువగా ప్రకటిస్తే, అందువల ఫాల్కోజా విషయమై బ్రిటన్, అమె రికాల మధ్యవున్న భేదాలు మరింతగా ఎక్కువ అవుతాయని ఇట్టిది రాజ కీయ వర్గాలవారు భావిస్తున్నారు. ఈ దీవులనుండి చాంగ్ జాతీయవాదులను ఖాళీ చేయించవలసిందిగా బ్రిటన్ అమెరికావారికి సూచించివుంది.

నియంతృత్వ శక్తులను ఎన్నికలలో ఓడించండి

గుడివాడ నియోజకవర్గంలో ప్రచారం

గుడివాడ, ఫిబ్రవరి 15: నియం తృత్వ కార్యవ్య విధానాల సవలంబించే కమ్యూనిస్టులను ఎన్నికలలో నోడించు గుడివాడ ద్విసభ్య నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి శ్రీ అడ్డుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కాంగ్రెసు అభ్యర్థి వేముల హర్షయ్యగారలను గెలిపించవలసినదిగా గుడివాడ నియో జకవర్గంలోని రామవరపాడు గ్రామం లో నిన్న జరిగిన సభలో శ్రీయుతులు బలసు విశ్వేశ్వరరావు, ఎన్. వి.ఎస్. ప్రసాదరావుగారలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సభకు బొడ్డపాటిలక్ష్మీసుబ్బా రావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు విశ్వేశ్వరరావు, ప్రసాదరావుగారలు ఐక్యకాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను వివరించి, ప్రజా స్వామికంగా నమ్మకంలేని కమ్యూ నిస్టులను ఓడించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఐక్యకాంగ్రెసు అభ్యర్థి వేముల హర్షయ్య, స్వతంత్రఅభ్యర్థి అడ్డుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు గారలను గెలిపించవలసిన అవసరం వివరిస్తూ అధ్యక్షుడు ప్రసంగించారు.

ఈ సభకు కొమరవోలు, తటవర్రు, పీపూడి, చిరిచింతల, నూజెళ్ళ మొద లయిన గ్రామాలనుంచి కూడా ప్రజలు వచ్చారు.

ఎన్నికల ప్రచారానికిగాను శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రావుగారు నిన్న రామవరపాడువెళ్ళి యింటింటికి తిరిగి వోటర్లను కలుసుకొన్నారు. ఈప్రచా రంలో శ్రీ పర్వతనేని భూషయ్య మొదలయిన పెద్దలుకూడా పాల్గొ న్నారు.

గుడివాడ ద్విసభ్యనియోజకవర్గంలో యీనెల 27-వ తేదీ పోలింగు జరుగు తుంది. శ్రీయుతులు వేముల హర్షయ్య అడ్డుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రా వు గారల తరపున ప్రచారం చురుగుగా జరుగుతున్నది.

రామవరపాడులో పైన వివరించబడిన సభ జరిగిన తరువాత మొదటనూనూ బాలాజీ దళంవారు బుర్రకథ కాలక్షేపం జరి పారు. ఆ దళంవారికి తటవర్రు గ్రామ స్థుడు కొండపేటి బ్రహ్మయ్యగారు విడు భూషణులు బహుమానంగా నిచ్చారు.

ఎస్టేట్లు రద్దు ట్రిబ్యునల్

విజయనగరం, ఫిబ్రవరి 14: ఎస్టేట్లు రద్దు ట్రిబ్యునల్ మార్చి నెలలో దినవ కార్యక్రమము పనుపరించి పరిష్కరి స్తుంది.

1, 2, తేదీలు 12 నుంచి 19 వరకు తిరిగి 26 వ విజయనగరంలో, 4, 5 తేదీలు 21 నుంచి 28 వరకు శ్రీకాకు ళం, 8 నుంచి 10 తేదీవరకు తిరిగి 28 నుంచి 30 వరకు కాకినాడ.

నోటీసు

వరంగల్ అడిషనల్ సబ్‌జడ్జ్ కోర్టులో

O. S. 18/1 of 1954

వాది-పెద్దిమల్లయ్య, ఎదిరి లోయ. యతి రాజులు, మరి ఒకరు.

దావాదబ్బు ఇప్పించునిమిత్తం. పైకేసులో రెండవ ప్రతివాదియగు, లోయ వెంకటేశ్వ రరావ్, గుడివాడ నివాసుడు, ఎన్నివర్యా యమలు సమనుడు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నాడు. గావున సత్రికా ప్రకటన చేయనైనది. యిందు మూలముగా పదరు రెండవ ప్రతివాది లోయ వెంకటేశ్వరరావు అను నీకు తెలియ చేయునది యేమనగా రాబోవు బాయిదా 22-2-55 లేదిన ఉదయము 10½ గంట లకు స్వయముగాగాని లేక ప్లీడర్‌ద్వారా గాని హాజరు అయ్యి అన్నదు దావా చేయ వలెను, లేదిచో నీకు వ్యతిరేకముగా పక్ష బద్ధమగు తర్వ జరుగవలదును.

తేదు స్తదార్, మునసబ్ కోర్టు వరంగల్.

రెండవ నోటీసు

వరుచూరు పంచాయితి - గుంటూరుజిల్లా

1955-56 సంవత్సరం ఈ క్రింద పద హరించబడిన అయిటములు వరుచూరు పంచాయితికి సప్లయిచేయుటకు వీలు చేయబడిన టెండర్లు 25-2-55 లేది సాయంకాలము 5 గంటలు వరకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొన బడును. పదరు దాఖలుకొబడిన టెం డర్లు 26-2-55 లేది ఉదయం 11 గంట లకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తెరవబడును. పకొలములో టెండరు డిపాజిట్ చెల్లించినరసీదుతో దాఖలు కొబడిన టెండర్లను అంగీకరించబడవు. టెండరు పరతులు ఆఫీసు పనిచేయు కొలములో తెలుసు కొనవచ్చును. సామానులు వివరము ఆఫీసులో తెలుసు కొనవలయును.

అయిటములు	టెండరు డిపాజిట్
1. స్టేషనరీ సామానులు	రు. 25
2. ఆర్డినరీ లైటింగు సామానులు	రు. 25
3. ఫర్ నిదరు	రు. 25
4. R. C. సిమెంటు తూములు, 2', 1½' డయామీటరు గలవి	రు. 25
5. స్ట్రీటు పెట్రోమాక్సు లైట్సు వెలిగించుటకు	రు. 50

ఆర్. వి. నరసింహారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, వరుచూరు, 15-2-55

గొప్ప విడుదల : ఫిబ్రవరి 19 నుండి

పరస్వతి ... గుంటూరు — మినర్వా ... విశాఖపట్నం
25-2-55 నుండి
ప్రభాత్ ... విజయనగరం — కృష్ణపిక్చర్స్ పాలెస్ ... రాజమండ్రి
త్వరలో
కూరుతి ... విజయవాడ — వెంకటేశ్వరటాకీస్ ... తెనాలి
కమల్ చిత్రావారి "1 వ తేదీ" (PEHALI TARIKH)
* నిరూపరాయ్ * రాజానీ * ఆగా * యశోదరఖట్టు.
కథ: ముకరమ్‌శర్మ (భాగ్యనాథ్ రచించిన కథ).
మార్చి 15 వ తేదీనుండి : "సాలుబాద్" :: గుడివాడ వారి విడుదల.

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ మాఘ బ॥ ద్వాదశి 1955 సం॥ ఫిబ్రవరి 19 శనివారం
శు॥ ద్వాదశి 22-16 పూ॥ 13-51 సర్యోదయం 22-17 ల 23-56 కు.
బ॥ త్రయోదశి ఫిబ్రవరి 20 ఆదివారం
ఆ॥ త్రయో దశి 22-27 ఉ॥ 7-15 సూర్యోదయం 19-8 ల 20-46 కు. రుతుశిశిర రాత్రి.

ఆంధ్రపత్రిక

ఒక్క రేయని యొసరించిన
పరపర యత్రియము తన మహంబున కగు దా
పొదుళకు నవిసేయుటకునికి
పరాయణము పరమధర్మవథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ జయ సం॥ మాఘ బ॥ ద్వాదశి
శనివారం

మాస్కో మందలింపు

"మేము అధికారంలోకి వస్తే రష్యాలో ఏర్పడివున్న భూతల స్వర్గాన్ని భారతదేశంలోనూ స్థాపిస్తాం. చైనా భూమి సమస్యను, పారిశ్రామిక సమస్యలను, తదితర సమస్యలను ఎంత సులభంగా నాల్గేండ్లలో పరిష్కరించివేసిందో చూడండి. చైనా మాదిరిగా మనదీ పూర్తిగా వ్యాపసాయక దేశం. మావో సేటుంగ్ చైనా సమస్యలను పరిష్కరించి వేసినట్లే మేమూ మన సమస్యలను మూడేండ్లలో పరిష్కరించి వేస్తాం. కాంగ్రెస్ ఏడేళ్ళు అధికారంలో వుంది. ఒక్క సమస్యను పరిష్కారం చేయలేదు; అమలుచేయలేకపోయింది."

ఈ ధోరణిలో భారత కమ్యూనిస్టు నాయకులు ఆంధ్రలో ఎన్నికల ప్రచారం సాగిస్తున్నప్పుడు చైనా, రష్యాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏమి సాధించినవో తెలుసుకోవడం అవసరమైంది. చైనా, రష్యాలు ఆ సాధించిన ఘన విజయాలను ఏవిధంగా సాధించిందో తెలుసుకోవడం అవసరమైంది. ఏడేండ్ల కాంగ్రెస్ పరిపాలన తర్వాత భారతదేశం ఈ స్థితిలో వుంటే మరుష్ఠయి ఏడేండ్ల కమ్యూనిస్టు పరిపాలన తర్వాత రష్యా ఎట్లా వుందో తెలుసుకోవాలనే అభిలాష ప్రజల్లో ఏర్పడ్డం సహజం. అయిదేండ్ల కమ్యూనిస్టు పాలనక్రింద చైనా ఎలా మారిపోయిందో చూడాలనే ఉత్సాహం ప్రజలకు కల్గడం సహజం. అందువల్లనే ఈ ఎన్నికలలో కాంగ్రెస్ సాధించిన విజయాలు, కాంగ్రెస్ కార్యక్రమాలు, మన పంచవర్ష ప్రణాళికలు అప్రధానమై, గాంధీజీ సంప్రదాయాలు, పండిట్ నెహ్రూ నాయకత్వం విచారణకు రాక కమ్యూనిస్టు రాజ్యాల కార్యవిధానాలు కమ్యూనిస్టు ప్రభుత్వాల ఘన విజయాలు విచారణకు వచ్చినవి.

చైనా, రష్యాల్లో ప్రజల జీవిత పరిస్థితులను, సమాజనిర్మాణాన్ని, ఆర్థిక, సాంఘిక, రాజకీయ వ్యవస్థలను, అధికార పత్రాలు ఆధారం చేసుకొని పరిశీలింప నారంభించేవారికి ఆంధ్ర కమ్యూనిస్టులు కొందరు "రష్యా, చైనాలను నిందించడం నేరం" అని ఆక్రోశించడం ప్రారంభించారు. రష్యాలో వ్యక్తి స్వాతంత్ర్యం వుంది అని భారతీయ కమ్యూనిస్టులు ఘోషిస్తే ఆ వ్యక్తిస్వాతంత్ర్య స్వరూపం ఇది; ఆస్వాతంత్ర్య స్వభావం ఇది అని వివరించితే అది రష్యా నింద అవుతుందా?

రష్యా, చైనాలలో రైతులు, విముక్తి పొంది హాయిగా తమ తమ తల్లాల్లో ఊగుతున్నారని భారతీయ కమ్యూనిస్టులు అభివర్ణించితే 'యథార్థ పరిస్థితి ఇది' అని ప్రేమాణంగా వివరించితే అది రష్యా, చైనాలను దూషించడం అవుతుందా?

'రష్యాలో అందరూ దేవుళ్ళే. అక్కడి సాంఘిక దురాచారాలు లేవు. అవినీతి లేదు. లంచగొండితనం లేదు. అది ఇంద్రలోకం.' అని ఆంధ్ర ప్రజల్లో ప్రచారం సాగుతూవుంటే, 'సాంఘికంగా భారతీయులు ఏ స్థితిలో వున్నారో, 37 సంవత్సరాల కమ్యూనిజం తరువాతకూడా రష్యన్‌లు అదే స్థితిలో వున్నారు.' అని నిరూపించితే అది కమ్యూనిస్టు రాజ్యాలపై భారతీయులకు ద్వేషం కల్పించడమవుతుందా?

చైనా అభివృద్ధి చెందివుండవచ్చు. రష్యా ఎంతో ముందుకు సాగివుండవచ్చు. అయినా భారత దేశం, ఆ దేశాల అభివృద్ధి దృష్ట్యామాస్తే, అంతగానూ అభివృద్ధి చెందిందిఅని లెఖ్ఖలువేసి చూపితే, బేరీజు లేసి నిరూపిస్తే, చైనా, రష్యాలను న్యూనత పరచడమవుతుందా?

అసలు ఈఎన్నికల్లో రష్యా, చైనాల ప్రసక్తి ఎందుకు రావలసి వచ్చింది? ఆ దేశాలను పొగుడుతూ, ఆ దేశనాయకులను నెత్తినబెట్టుకుని, మన దేశాన్ని తెగడుతూ, మన నాయకులను దూషించుతూ కమ్యూనిస్టు నాయకులు ప్రచారం చేయడంవల్లకాదా, ఈ రష్యా, చైనా 'విజయాల' పరిశీలనావసరం ఏర్పడింది?

'ఇది సేలవిడిచిన సాము' అని భారతీయ కమ్యూనిస్టులు గ్రహించలేదు. ఆంధ్రలో అధికారాన్ని చేబట్టడానికి వీరు అనుసరించిన ప్రచారపద్ధతులు చేసిన ప్రసంగాలు ఎలాంటి విషఫలితాలకు దారితీయగలవో వీరు గ్రహించలేక పోయినారు. మాస్కోలోవున్న వీరి 'గురువులు' గ్రహించారు. పండిట్ నెహ్రూ విధానంవల్ల, రష్యా సహకారంవల్ల భారతీయులలో చైనా, రష్యాలంటే ఎంతో అభిమానం ఏర్పడింది. చైనా, రష్యాలనుంచి వచ్చిన సాంస్కృతిక రాయబారాలను భారతీయులు ఎంతగానో ఆదరించారు. కళాకారులకు, రచయితలకు, గాయకులకు ఘనంగా స్వాగతం చెప్పారు. చైనా, రష్యా, భారత దేశాల ప్రజలమధ్య సౌహార్దం పెంపొందుతున్నదని అందరూ ఆశించారు. ఆంధ్రలో కమ్యూనిస్టు నాయకుల ప్రచారాన్ని ఎదుర్కొనడానికి ఆ దేశాల్లోని రాజ్యాంగ విధానాలను, ఆర్థిక, సాంఘిక పరిస్థితులను ప్రజలకు తెలియచెప్పడంతో ఈసంఖ్యత, మైత్రికి విఘాతం కలిగే ప్రమాదం ఏర్పడింది. భారత దేశం కమ్యూనిస్టుపార్టీ ఆధిపత్యం క్రిందికి రావడమనేది నెహ్రూ జీవించి వున్నంతకాలం సాధ్యం గాదని అంతర్జాతీయ కమ్యూనిస్టులందు నిర్వాహకులు గ్రహించారు. అంతేగాదు. భారతీయ కమ్యూనిస్టుల ప్రభావాన్ని ఎదుర్కొనడానికిఆంధ్రలో జరిగినప్రచారం రానున్న ఎన్నికల్లో దేశవ్యాప్తంగా జరిగితే భారత దేశంలో మితవాద పక్షాలు బలపడే ప్రమాదం వుంది. ప్రధానమంత్రి నెహ్రూ పై దేశిక విధానంలోకూడా మార్పులు రావచ్చును.

ఇవన్నీ గ్రహించే మాస్కో పత్రికలు ప్రావ్దా, ఇజ్‌వెస్టియాలు స్వతంత్ర భారతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘన విజయాలను సాధించిందని ప్రశంసించినవి. ఇది భారతీయ కమ్యూనిస్టులకు మందలింపు అని చేరే అవ్వనక్కర లేదు. కాకపోతే ఏడేండ్ల పరిపాలనలో కాంగ్రెస్ ఏమి చేయలేదని అఖిలభారత కమ్యూనిస్టునాయకులు ఆంధ్రలో వాడవాడలా సభలు జరిపి ఘోషించితే ఇజ్‌వెస్టియా పత్రిక ప్రధాన మంత్రి నెహ్రూ ఆంధ్ర ఎన్నికలసందర్భంలో విజయవాడలో చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించి కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించిన విజయాలను ఎందుకు ప్రశంసించడం జరిగింది? ఆంధ్రలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడ్డంకంటే చైనా, రష్యాలకు భారతదేశ మైత్రి, సఖ్యత ముఖ్యం. భారత దేశంలో రష్యా, చైనా వ్యతిరేకత ప్రబలినతర్వాత కమ్యూనిస్టు పార్టీకే స్థానం లేకుండాపోయే ప్రమాదం వుంది. ఈ ప్రమాదాన్ని రష్యా గ్రహించింది. క్రెమ్లిన్ గుర్తించింది. "భారతీయ కమ్యూనిస్టులు నెహ్రూ చైనా, భారత ప్రభుత్వంమీద చేస్తున్న దుష్ప్రచారాన్ని" మాస్కో పత్రికలు ఎంతో వివేకంగా ఖండించినవి. భారత ప్రభుత్వం ఏమి సాధింపలేదనే ప్రచారాన్ని విరమింపమని ఆ పత్రికలు భారతీయ కమ్యూనిస్టులను హెచ్చరించినవి.

ఈ హెచ్చరికను, మందలింపును గ్రహించి, తమ ప్రచారాన్ని మార్చుకోవలసిన ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు, ఎవరో చైనా, రష్యాలను దూషిస్తున్నారని, నిందిస్తున్నారని విలపించడం నిరర్థకం. వారు చైనా, రష్యాలప్రసక్తిని తెచ్చి ఆ దేశాలను' పొగుడుతూ భారత దేశంలోని ప్రభుత్వాన్ని ఎందుకూ కొరగాని ప్రభుత్వంగా చిత్రించడంవల్లనే ఈ క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని వారిప్పటికైనా గ్రహించడం మంచిది. 'మాస్కో మందలింపు' అంతరార్థం అదే. భారతీయ కమ్యూనిస్టులు ఈ యథార్థాన్ని గ్రహించేవరికి ఎన్నికలే పూర్తిఅయిపోతవి.

హైడ్రోజన్ బాంబుల ఉత్పత్తి

బ్రిటన్ నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 17: బ్రిటన్ హైడ్రోజన్‌బాంబు ఉత్పత్తికి ఉపక్రమిస్తుందని ఇవ్వాళ అధికారరీత్యా ప్రకటించారు.

రక్షణ కార్యకలాపాలపై పేడు వెలువడిన ప్రభుత్వ నివేదికలో ఈ సంగతి తెలుపబడింది. ఉద్దేశిత అణ్వస్త్రాలను ఉత్పత్తిచేసే సామర్థ్యం బ్రిటన్‌కుగలదనీ, ఈ నిర్ణయం చేయటంలోగల సాధకబాధకాలన్నిటినీ బాగా ఆలోచించిన మీదటనే ఇందుకు పూనుకోవటం తమ కర్తవ్యమని ప్రభుత్వం భావించిందనీ ఆ ప్రకటనలో వుంది.

పాశ్చాత్యదేశాలు తమకున్న అణుశక్తిని యావత్తూ వినియోగించకపోయినట్లయితే, యావత్తును దండయాత్రనుంచీ, ఆక్రమణనుంచీ కాపాడటం సాధ్యం అయేదికాదని, దీని అర్థం ఏమిటో సులభగ్రాహ్యమే అనీ కూడా ఆ ప్రకటనలో వుంది.

ఉష్ణజలితాణు శక్తితో బాంబు తయారుకావటం నిరుటి విశేష పరిణామాలలో ఒకటి. దానితో నూతనమైన విపత్కరమైన సమస్యలు ఉద్భవించాయి. వీటి పరిష్కారానికి ఏంతో ప్రయత్నం, భావనాశక్తి అవసరం అవుతోంది. ఈ సందర్భంలో ఎదుర్కొంటున్న సమస్య ద్విముఖమయింది. ఒకటి ప్రపంచ సంగ్రామం సంభవించకుండా జాగ్రత్తపడటం, పక్షే అందులో సంసిద్ధపడటం. అమెరికా సమసరించి రష్యా హైడ్రోజన్ ఆయుధాలను భారీగా తయారు చేస్తోంది. అని కూడా ఆ ప్రకటన పేర్కొన్నారు.



శ్రీకాకుళం, విశాఖపట్నం, చిత్తూరు, కర్నూలు, జిల్లాల్లో పోటీచేస్తున్నంతమంది స్వతంత్రులు మరేజిల్లాల్లోనూ పోటీచేయడంలేదు.

అదీ.... ఇదీ.... అన్నీ....

"మల్కిపురంలో పదిశేలమంది పాల్గొన్న బ్రహ్మాండమైనసభలో శ్రీ ఎ. కె. గోపాలన్ హర్షధ్వానాల మధ్య రెండున్నరగంటలు ఉపన్యసించారు" అని వార.

గోపాలన్‌గారు ఉపన్యాసం చేసినంతసేపూ సభికులు హర్షధ్వానాలు చేయలేదు! సభికులు హర్షధ్వానాలు చేస్తున్నంతసేపూ ఆవగా రెండుగంటలన్నర-గోపాలన్‌గారు ఉపన్యాసం చేస్తూనే వున్నారు!

దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి. సభికులు హర్షధ్వానాలు చేస్తున్నప్పుడే ఉపన్యాసం చేయాలి.

* * *

రెండున్నర గంటల హర్షధ్వానాలేమిటి? అని ఎవరైనా ఆశ్చర్యపోవచ్చును. లేదా ఆధ్వానాలేమిటో అని అనుమానించవచ్చు. "పెట్టుబడిదారుల కాపలాకుక్కలు, సామ్రాజ్యవాదుల తొత్తులు, భూస్వామ్యకూటమి పంరక్షకులు" ఆవిధంగా ఆశ్చర్యపడ్డం, అనుమానించడం సహజమే!

గోపాలన్‌గార్ని చూచేవరికి ప్రజలు పరమానందభరితులైనారు. వారిని పరమానందయ్యశివ్యులని అనేవారు ప్రజాద్రోహులు కాకుండా పోతారా?

* * *

"శివరాత్రి తిరునాళ్ళ కారణంగా సర్వరాపుపేటలో ఫిబ్రవరి 20 వ జరగవలసిన పృథ్వీసింగ్ గారి బహిరంగ సభ వాయిదా పడింది" అని ఒక ప్రకటన.

కమ్యూనిస్టులకు దేవుళ్ళంటే గిట్టదనే ప్రచారం ఎంత అసత్యమో ఈ "మహాసభ వాయిదా నిర్ణయం" నిరూపించడం లేదా?

నిజంగా కమ్యూనిస్టులకు దేవుడంటే ఎంత అసేభావమే వుంటే సర్వరాపుపేటలో సభ జరిపి కోటప్ప కొండ తిరునాళ్ళకు పురుగు పోకుండా చేసివుండేవారు కాదా!

తమ సభకు రావలసినవారు కోటప్పకొండకు పోతారని పృథ్వీసింగ్ సభను వాయిదా వేయలేదు. దేవుడ్ని చూచేవారు తక్కువైపోతారేమో అనేసభను వాయిదా వేశారు!

* * *

గత్యంతరం స్త్రీ నియోజక వర్గంలో కాంగ్రెసువారు ఎన్నో అన్యాయాలు చేశారు. అందులో ముప్పుకు ఒకటి వివరించదమైనది: "కమ్యూనిస్టు అభ్యర్థులకు మెజారిటీ రాగల ప్రాంతాలలో దగ్గర దగ్గరగా పోలింగు స్టేషన్లు లేవు. అందుచేత ఎక్కువమంది ఓటర్లు రాలేకపోయారు. మరోకవైపు కాంగ్రెసువారు తమ లారీలలో తమకు నమ్మకమయినవారందర్నీ తీసుకు వచ్చారు".

ఎంత దారుణమో చూడండి! ఎంత పక్షపాతమో చూడండి!! కాంగ్రెసువారు వారి లారీల్లో వారికి నమ్మకమైన వార్ని మాత్రమే తీసుకురావటం, కమ్యూనిస్టులకు నమ్మకమయిన వార్ని తీసుకురాక పోవడం పక్షపాతంగాదని ఎవరైనా నిరూపించగలరా?

* * *

"ఎర్రజండా ప్రతిష్ఠించిన లాలాలజపతిరాయ చేత్రద్రోహియా?" అని ఉరవళ్ళండ సభలో హైద్రాబాద్ కమ్యూనిస్టునాయకుడు ప్రశ్నించారు.

లాలాలజపతిరాయ్ "పంజాబ్ కేసరి" అనే భారతీయులందరూ ఈనాటికీ స్మరిస్తూ వుంటే ఈ హైద్రాబాద్ నాయకునికి ఇప్పుడీ అనుమానం ఎందుకు కల్గింది? ఎర్రజండాను ప్రతిష్ఠించిన వారు చేత్రద్రోహులుకారు. ఎర్రజండాను అదే పనిగా ఎత్తుకు తిరిగేవారు అయితే కావచ్చు.

పండిట్ నెహ్రూ 1929 లో ఎర్రజండా క్రింద జరిగిన అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభకు అధ్యక్షత వహించలేదూ? ఆ మరు సంవత్సరం అఖిల భారత కాంగ్రెసు సంఘం పండిట్ నెహ్రూ అధ్యక్షతనే సమావేశమై, త్రివర్ణపతాకచ్ఛాయను "సంపూర్ణస్వాతంత్ర్యం" భారతదేశ లక్ష్యం అని ప్రకటించలేదా?

* * *

"ఐక్య కాంగ్రెస్ సంఘటన అభ్యర్థి ఓటమి: కమ్యూనిస్టునాయకుని విజయం త్యాగం" కాదని ఎవరంటారు. పోటీ నూటిగా వుండి మొదటిది నిజమైతే? ఐక్యకాంగ్రెస్ సంఘటన అభ్యర్థి ఓడిపోతే కమ్యూనిస్టు అభ్యర్థి గెలుస్తాడు, నిజమే. మరి ఐక్యకాంగ్రెసు సంఘటన అభ్యర్థి ఓడిపోకపోతే...అప్పుడూ విజయం వారిదే! పరాజయంలో మాత్రం జయంలేదా? 'అపజయం' లో కూడా వుంది జయం.

అపజయం, పరాజయం కంటే జయం గొప్పేముంది? 'రంజీ' కంటే అపరంజికి ఆధిక్యత లేదూ? అసురుడు కంటే పరాశరుడు గొప్ప కాదూ?

ఇంతకూ ఐక్యకాంగ్రెసు సంఘటన అభ్యర్థి ఓడితే కమ్యూనిస్టు నాయకుడు గెలుస్తాడు! అసేకదా వారు అంటున్నారు. ఫలితాలు తెలిసే వరకూ ఆమాత్రం అనుకోడానికికూడా స్వాతంత్ర్యం లేదూ?

అయినా కమ్యూనిస్టు "నాయకుని విజయం-ఐక్య కాంగ్రెసు సంఘటన అభ్యర్థి ఓటమి" అనలేదు గదా!

ఏదో ధర్మరాజు లాగా "అశ్వత్థామహతఃకుంజరః" అని అంటుంటే నే ఇది గొడవ చేస్తారెందుకు?

ఈ మాత్రం స్వాతంత్ర్యం కూడా లేని దేశం ఎంతదేశం అబ్బా!

* * *

"మొదట్లో హరిజన వోటర్లను జమీందారీ ఏజెంట్లు బెదిరిస్తూ వుండగా మావాళ్లు వెయ్యి చేసుకున్నారట నిజం. దేనందు కోసం ఒక్క కన్నీటిబొట్టు కూడా కార్చలేదు." అంటున్నారు శ్రీ సుందరయ్యగారు. చివరికి ఆనందబాష్పాన్నికూడా రాల్చలేదు!

వారివారు చెయ్యి చేసుకున్నందుకే గాదు. అందువల్ల రానున్న ఫలితానికి కూడా సుందరయ్యగారు కన్నీరు చుక్క ఒక్కచుక్క కార్చరు! ఆనందబాష్పాన్ని రాల్చవచ్చు!

శాంతి, అహింసలలో నమ్మకంలేని పార్టీని ఓడించండి

పులివెందలనియోజకవర్గంలో రంగాగారి ప్రబోధం

కడప, ఫిబ్రవరి 15: శాంతి, అహింస, ధర్మములు బూర్జువా తత్వములని నిందించి గాంధీజీ హిందువుల నాయకుడనీ, అభివృద్ధి నిరోధకుడనీ దుయ్యబట్టే నియంతృత్వ కమ్యూనిస్టు పార్టీని ఎన్నికలలో ఓడించి ఐక్య కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసినదిగా పులివెందల నియోజకవర్గంలో పలు గ్రామాలలో జరిగిన సభలలో కృషికార్ పార్టీ నాయకుడు ఎన్. జి. రంగాగారు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఈ పర్యటనలో రంగాగారితో పాటు పులివెందల నియోజకవర్గ ఐక్య కాంగ్రెసు అభ్యర్థి పి. బసిరెడ్డి బి జడ్డయ్య నాయుడు, దరువూరి వీరయ్య గారలుకూడా పాల్గొన్నారు. రంగాగారి యీ పర్యటన సందర్భంలో ఆయా గ్రామాలలో ఊరేగింపులు జరిగినవి. రంగాగారు తమ ప్రసంగములలో ప్రజాస్వామిక పక్షములమధ్య సమరసభావం లేకపోవడంవల్లనే కిందటి ఎన్నికలలో కమ్యూనిస్టులు గెలుపొందారన్నారు. కమ్యూనిస్టుల నియంతృత్వ విధానాలను విమర్శిస్తూ ఇలా అన్నారు:

"కమ్యూనిస్టుపార్టీకి శాంతి, అహింస, ధర్మములపట్ల నమ్మకంలేదు. ఇది బూర్జువాతత్వమంటారువారు. గాంధీజీ హిందువుల నాయకులనీ, ఛాందసుడనీ, పూర్వాచారములను సమర్థించేవాడనీ, అభివృద్ధి నిరోధకుడనీ నిందిస్తారు. రష్యా ఎప్పుడు ఏమి చెపితే, ఏమి వ్రాస్తే దానినే పరమ ప్రామాణికంగా భావించి ఆచరించడమే కమ్యూనిస్టుల లక్ష్యము. కమ్యూనిస్టులయినవారికి స్వతంత్ర ఆలోచనలు ఉండకూడదు. స్వతంత్ర కార్యవిధానం ఉండరాదు. ఇటువంటి భావదాస్యం మనకువద్దు. మోసప్రలాపంతో అధికారంలోకివచ్చి నియంతృత్వం చలాయించే ఈ పార్టీని ఓడించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

"శాంతియుతమైన పద్ధతులలో సమాజాభ్యున్నతికి అవిరళ కృషి చేయగల ఐక్యకాంగ్రెసు అభ్యర్థులను గెలిపించండి."

పులివెందల నియోజకవర్గంలో యీ నెల 23 వ తేదీన పోలింగు జరుగుతుంది. ఐక్యకాంగ్రెసు అభ్యర్థి బసిరెడ్డిగారి తరఫున ప్రచారం చురుగ్గా జరుగుతున్నది.

రంగాగారు పులివెందల నియోజకవర్గంలో పర్యటన ముగించుకొని యీ నెల 16 వ తేదీన కడపవచ్చారు. ఎన్. రంగారెడ్డిగారి అధ్యక్షతన కడపలో జరిగిన సభలో రంగాగారు ప్రసంగించారు.

చేనేత పరిశ్రమ అభివృద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16. చేనేత అభివృద్ధికి, కుటీర పరిశ్రమల అభివృద్ధికి గాను కేంద్ర ప్రభుత్వం కొన్ని గ్రాంట్లను ఋణాలను ప్రకటించింది. గ్రాంటుగా ఇచ్చేందుకు అఖిల భారత ఖాదీ సంస్థకు ఇచ్చిన లక్ష రూపాయలుగాక, ఆంధ్ర రాష్ట్రంలో సహకార చేనేత కార్మికులకు నిర్వహణ నిధులకు అప్పులుగా ఇచ్చే నిమిత్తం 66 వేల రూపాయలను అదనంగా ఆంధ్ర ప్రభుత్వానికి అప్పు ఇచ్చింది. ఖద్దరుపై కేంద్ర కారీ అదనాన్ని ప్రోత్సహించేందుకుగాను అఖిల భారత ఖాదీ సంస్థకు 8 వేలు ఇవ్వబడ్డది.

తాటిచెట్లం అభివృద్ధికోసం మద్రాసుకు 160 వేలూ, తిరుకొచ్చికి 22600 రూపాయలు చేయబడ్డది.

స్త్రీలను హడలెత్తించడం

కమ్యూనిస్టుల ముఖ్య కార్యక్రమం

ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు ఈ మధ్య తమ పార్టీ కార్యక్రమాన్ని స్పష్టంచేశారు. శ్రీ సుందరయ్య ప్రత్యర్థులను చితగ కొట్టేయ్యమని ఒక ఎన్నికల సందేశం ఇచ్చారు. ఎట్లా దెప్పడు ఎందుకు చితగ కొట్టాలో కూడా కొంత వివరించారు. ఇక రెండోవారు శ్రీ బసవపున్నయ్య కమ్యూనిస్టుపార్టీ అంటే తెలియని (తెలియక పోవటం నేరంకదూ!) కొందరు ఇల్లాళ్లను నాగలికి కట్టి స్తానని శపథం పట్టారు. ఇంతేగాక కొందరు మానవుల్ని "మరో ప్రపంచం" సంపాదించేయటానికి చిత్రిస్తే లెక్కలు తయారుచేసి ఉంచుకున్నామని కూడా చెప్పుకున్నారు.

కమ్యూనిస్టుతత్వనిర్వచనం చేసిన శ్రీయుతులు సుందరయ్య, బసవపున్నయ్య నిజంగా అభినందనీయులు. ప్రజాసేవ దేశభక్తి, పీడితప్రజానీక అభివృద్ధి అనే మాటలు కమ్యూనిస్టులకు సంబంధించి వంతెవరకూ వట్టి నిరర్థకపదాలు. శిత్యవులను సృష్టించటం, కల్లోలాలను కల్పించటం, చివరకు దేశాన్ని "బానిసలదొడ్డి" చేయటం కమ్యూనిస్టుల లక్ష్యం. ఈలక్ష్యసిద్ధికోసం చేయదగు చర్యలను పైయిద్దరు నాయకులూ చక్కగా చెప్పేశారు.

ఇక ఈ ఎన్నికల్లో తేలేదేమంటే, ఆంధ్ర దేశంలో "చితగకొట్టేవాళ్లు, స్త్రీలను పిల్లలను చిత్రవిచిత్రాలుగా క్షోభపెట్టేవాళ్లు" ఎందరు, అట్లా చేయలేనివారెందరు అనే వివరమే. అదీ తేలటం మంచిదే.

శేల్పుకోటాలు ఎట్లాఉన్నా, ఈ పిశాచ మంత్రాలుచదివే "స్వాతంత్ర్య తిరోగమన ఉద్యమం" నాయకులు కాస్తసేపు మానవత్వంవల్ల ఒక్క సత్యాన్ని తెలుసుకోవాలి.

మనప్రజల్లో నూటికి అరవై జనాభా మందికి ఈ రాజకీయ కిటుకులు తెలియవు. ఏవో సినిమాలు చూసినాని, ఆనందించినాని, పాటలు పెద్దమాటలు మాట్లాడేవారంతా, పాపం, అట్టే తెలిసినవారూకారు. సామ్యులు పెట్టుకునే స్త్రీలంతా భాగ్యవంతుల భార్యలూకారు. అదొక మంగళప్రదమైన అలంకారమని అనేకులు గుడిగా భావిస్తారు. ఆ సిబిమ్మ, అప్పచేసి కొందరు కొలదిమాత్రంగానైనా సక్కటు ధరిస్తారు. వాళ్ళకు శ్రీయుత బసవపున్నయ్య అనే నాగరికునుచేసే ప్రవచనాలు తెలియవు.

ఇంకా చెప్పాలి వీరికి...వినవలసిన కాదు, తెలపటం ధర్మం. అనేకమంది స్త్రీలకు తమ భర్తలు ఎక్కడకు పోతున్నారో, ఏమిచేస్తున్నారో తెలియదు. ఇంట్లో ఉండేవారికి సగలపైనా, ఇంట్లో ఉండే పాత్రసామాను వగైరాలపైన మక్కువ ఏర్పడటం సహజం. నిజం చెప్పాలిసాక్షి, అనేకమంది పురుషులకుకూడా ఇంతకంటే ఎక్కువ తెలియదు. యేదో తెలిసీ తెలియని పక్కకాల్లో కాలక్షేపం చేస్తున్నారు. పళ్ళేదు పుట్టుకున్నంతమాత్రాన జ్ఞానం రాదుకదా. మరి వీరిని సంపుతాను, నాగలికి కడతాను అంటం ఏమి రాజకీయ జైదన్యం!

ఏది ఎట్లాఉన్నా, మరో విశేషం గమనించదగ్గది: శ్రీయుతులు కమ్యూనిస్టులు తమ దాడిలో, హత్యా, హింసా దర్శనలలో అనేకులు అడవారు, మొగవారు, పిలల, పెద్దలు నిస్సహాయతతో, అమాయకంగా, తేలాపేలా పోతూ, అభిమాన ప్రకటనకు అవకాశం లేక, చాలా దీనంగా ప్రవర్తించి ఉండటం గమనించి ఉంటారు. మరి ఎదట యముడు నిలచిఉంటే పొమ్మనమన్నవు లేమిచేయగలరు? అంతమాత్రంతో మానవ జీవిత రహస్యం గ్రహించామన్నామని శ్రీయుతులు కమ్యూనిస్టులు అహంకరించటం అమానుషం.

మనదేశంలో అందరిలోనూ కూడా ఒకటి చెప్పకోదగినది. అదే కమ్యూనిస్టులు విశ్వరించి పనులు, భాగ్య భేదాలు లేకుండా వారిలోనూ రమణీయమైన ప్రవర్తన అతిథి మర్యాద, ఆప్యాయత ఉన్నాయి. కొందరు చదువుకున్న శ్రీయుతులు కమ్యూనిస్టులూ యీ యాన్ని మరిచిపోవచ్చు. కానీ అసుసుగు సంపద అంతమాత్రంతో ఇంకా తుడిచి పోలేదు. ఈఆంధ్ర దేశంలో సంస్కారం ఇవ్వు" అని ఏ గ్రామం అడిగినా చక్కటి మజ్జిగ యిస్తారు. కమ్యూనిస్టులకు రక్తదాహంఇవ్వలేదు. మా సమస్త్వంకలవారు వారి కెంతో సహాయం చేయవచ్చు, వాళ్ళపైన కనికరించుటకు శ్రీయుత కామ్రేడుకు!

తూర్పు బెంగాల్ నుంచి వలస

సర్టిఫికెట్లకు 3 లక్షల మంది నిరీక్షణ

కలకత్తా, ఫిబ్రవరి 17: భారతదేశం వచ్చి స్థిరపడడానికిగాను తూర్పు పాకిస్థాన్ నివాసులు దాదాపు 8 లక్షల మంది వలస సర్టిఫికెట్లకొరకు కాచుకుని వున్నారని, యిక్కడ నమ్మకంగా తెలిసింది. వలస సర్టిఫికెట్లకొరకు వీరు పెట్టుకున్న దరఖాస్తులు. పాకిస్థాన్ భారత హైకమిషనరు విచారణలో వున్నాయని అంటున్నారు.

ఇది యిలా వుండగా, తూర్పు పాకిస్థాన్‌నుండి పశ్చిమ బెంగాలుకు శరణార్థుల రాక నానాటికీ హెచ్చుతున్నది. ఒక్క జనవరిలో మాత్రం 30 వేలకుపైగా సరిహద్దు దాటివచ్చారు.

వలస హక్కుతో హెచ్చుదానికి కారణాలేవో అధికారులకు తెలియలేదు. ఐనప్పటికీ, పాకిస్థాన్ ప్రభుత్వ ఆర్థికవిధానం హిందువులపట్ల విభేదనగా వేదికగా వున్నదనీ కొందరు చెప్పతున్నారు. ఇంతేగాక తూర్పు బెంగాలు ఆర్థిక స్థితి అధ్వాన్నంగా వున్నదనీ, మైనారిటీలకు అన్నపానీయాలకు కూడా లభించే అవకాశం లేకుండా వున్నదని వారు అంటున్నారు.

1954 సం॥ ఆఖరు నాలుగు నెలలలో 65 వేలమంది పరివారు దాటివచ్చారు. వీరిలో 50 వేలమంది పశ్చిమ బెంగాలుకు వచ్చారు. పశ్చిమ బెంగాలులోని శరణార్థుల సంఖ్య 60 వేలమంది 1,18,000 కు హెచ్చింది. శిబిరాలను హెచ్చించడానికి. పశ్చిమ బెంగాలు ప్రభుత్వం యేర్పాట్లు చేస్తున్నది.

అమెరికా విదేశ వ్యాపార నిర్బంధాలు

ఒకవోటుతో సడలింపు

బిల్లు గెలుపు

వాషింగ్టన్, ఫిబ్రవరి 17: విదేశ వ్యాపార నిర్బంధాలను సడలించటానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రతిపాదించిన బిల్లు నేడు ఒకవోటు మెజారిటీతో (192-193) నెగ్గింది.

అశోకమెహతా కాంగ్రెసులో చేరే అవకాశం

(1 వ పేజీ తరువాయి)

పాదనలకు తోడ్పడ్డ. బొంబాయిలో ఊపిరి ఉండగా పి. ఎస్. పి. అంగీకరించదు" అని విమానాశ్రయంలో విలేకరులతో చెప్పారు.

కృపలానీ విమర్శ

పోలిటిక్సు పద్ధతి సరూపాన్ని ఏర్పాటు చేస్తానని కాంగ్రెసు తీసుకున్న నిర్ణయం వివాదం ప్రజలను మోసగించటానికే పని ఆచార్య కృపలానీ నేడు కాన్పూర్‌లో ఒక ఎన్నికల సభలో మాట్లాడుతూ వివరించారు.

"ప్రజల కనీస, గరిష్ఠ ఆదాయాలకు సుబలయిన నిష్పత్తిని నిర్ణయించి, కాన్స్టిటిట్యూషన్ సవరణలను రద్దుచేసి కాంగ్రెసుతో వారు అభిప్రాయ భేదం అనేది ఉండదు"అని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరవాత దేశం అభివృద్ధి చెందిందని చెప్పేవారు ప్రజలను మోసగిస్తున్నారనీ, దేశం అభివృద్ధి చెందితే అవినీతి, లంచగొండితనం నిండిపోయినవి యెందుకు ఉన్నవో అర్థంకాదనీ ఆయన అన్నారు.

కర్నూలు పరిసరాల్లో గవర్నరు పర్యటన

[1 వ పేజీ తరువాయి]

ద్రాలు యేర్పాటు చేయబడిన పైపుకు గవర్నరు పడుతుండగా, కాంగ్రెసు అభ్యర్థి తాలూకు పోలింగు ఏజెంటు వచ్చి ఆడఓటర్ల పోలింగుఉద్యోగి కేకు, కమ్యూనిస్టు అభ్యర్థి తరపున ప్రచారం చేస్తున్నట్లు గవర్నరుకు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదులన్నీ, కలెక్టరు ప్రిసైడింగు అధికారుకు చెయ్యవలసిందిగా గవర్నరు ఆదేశించారు.

పోలింగు కేంద్రం చెలుపల చాలా మంది స్త్రీలు ఎండలో క్యూలో నిల్చుని ఉండడం చూచి, కొంతసేపటికి, మీ రోపండి అని సలహా యిచ్చారు.

స్త్రీ ఓటర్ల పోలింగు కేంద్రాలలో గూడా పోలింగు మందకొడిగా ఉన్నది వాళ్ళకు ప్రత్యేకించిన మూడు పోలింగు కేంద్రాలలోనూ, ఒక దాంట్లో మొత్తం 759 ఓట్లకు 74 మరొక దాంట్లో 850 ఓట్లకు [illegible] యింకో దాంట్లో 860 [illegible] 178 ఓట్లు 9 గంటల వరకు పోలయినవి. మీరు చెయ్యవలసిన ఏర్పాట్లు లేమైనా ఉన్నవా, అని [illegible] పోలింగు కేంద్రాలకు గవర్నరు వెళ్ళినప్పుడు అడిగారు. ఏమీలేదని చెప్పగా గవర్నరు సంతృప్తి పడ్డారు. [illegible] ఒక పోలింగు ఏజెంటును, [illegible] నిర్తువ్వాపులని గవర్నరు అడుగగా, ఎస్. ఎస్. ఎల్. సి. చదువు అన్నారని వారులు చెప్పారు.

తరవాత గవర్నరు శ్రీ వేదిగారు [illegible] పందాయితీ ప్రాంతాలలో రెండు పోలింగు కేంద్రాలను తనిఖీ చేశారు. కొండల దారా ముగ ఓటర్ల పోలింగు కేంద్రాలలో ఒక దానిలో మొత్తం 818 ఓటరు కి ఓట్లు స్త్రీల పోలింగు కేంద్రంలో మొత్తం 120 ఓట్లకు రెండు ఓట్లు మాత్రమే పోలైనవి. పోలింగు యింతమందంగా ఉన్న దేమిటి అని గవర్నరు అక్కడ ఒకరిని అడుగగా 10 గంటల దాటిన దగ్గరనుంచీ ఓటర్లు ఎక్కువగా వస్తారని సమాధానం చెప్పారు

చివరకు, గవర్నర్ శ్రీ వేదిగారు, రైల్వే కాలనీలో మూడు పోలింగు కేంద్రాలు సందర్శించారు ఈ మూడింటిలో రెండు ముగ ఓటర్లకు ఒకటి స్త్రీలకు ప్రత్యేకింపబడినవి. తొమ్మిదింటికాలా ముగ ఓటర్ల పోలింగు కేంద్రాలలో ఒక దానిలో మొత్తం 598 ఓటరు 48 ఓట్లు, మరొకదానిలో 459 ఓటరు 49 ఓట్లు పోలైనవి. అడవాళ్ళ పోలింగుకేంద్రంలో మొత్తం 1086 ఓటరు 92 ఓట్లు మాత్రమే పోలైనవి స్త్రీల పోలింగు కేంద్రంలో ఒక పోలింగు ఏజెంటును నియమించేస్తుంటారు అని గవర్నరు అడుగగా వాలంటరీ పరిశీలనం జరుగుతున్నదని సమాధానం చెప్పారు. మీకు ఇంకేమైనా అని అడుగగా, యీ వేళ కలవుయిచ్చారని చెప్పారు. ఇంతలో పోలింగు సిబ్బందిలో ఒకడు కల్పించుకొని, రైల్వేపనివారలలో కమ్యూనిస్టు పాకుభూతిపరులు ఉన్నారని వారు యిప్పుడు తమ పిలలను కమ్యూనిస్టు అభ్యర్థికి ఓటు ప్రచారం చేయడానికి పంపుతున్నారని చెప్పగా, నేను నిన్ను అడుగుతున్నానా? అలాంటి విషయాలను పట్టించుకోకు అని గవర్నరు కసిగా హెచ్చరించారు.

బ్యాంకి ద్రవ్యం దొంగ

కాళహస్తిలో ముగ్గురి అరెస్టు

కాళహస్తి, ఫిబ్రవరి 16: చిత్తూరు బ్యాంకు కాళహస్తి బ్రాంచిలో, 6400 రూ. లు దొంగ జరిగినట్లు, బ్యాంకి హెడ్ ఆఫీసు (చిత్తూరు)వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యీ సందర్భంలో, పోలీసువారు యిక్కడి అగ్గిపెట్టెల వరకుని ఒకరిని అరెస్టుచేసి జామీనుమీద విడుదల చేశారు.

సదరు బ్యాంకు బ్రాంచి తాలూకు మేనేజరుకు [illegible] లంటలు సప్లైచేసే [illegible] ముగ్గురు కూడా పోలీసులు తీసుకొని కేసు [illegible] నారు.

తృతీయ ఘట్టం పోలింగ్

(1 వ పేజీ తరువాయి)

చేయడం ఏమంత సంతోషకరమైన విషయం గాదు. అయినా, నాకుమరు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా నిలచినందున, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థితో నేనే పోటీ చేస్తున్నాను. మా యిద్దరికీ మాటలు లేక 18 సంవత్సరాలైంది. అభ్యర్థి సారి 1942 లో మాటలాడాము. 42లో నేను జైలుకు వెళ్ళాను. అంతే" అని బాపయ్యగారు ఆంధ్ర పత్రిక విలేఖరితో అన్నారు.

చనుబండి, చిన్నన్న చేట పోలింగు కేంద్రాలలో పోలింగు చాలా చురుకుగా ఉన్నట్లు తెలియవచ్చింది. ఈ రెండు ఊళ్లలో ఒక్కొక్క దాంట్లో 2500 ఓట్లున్నాయి.

వివిధ పోలింగు కేంద్రాలనుండి తిరుపూరుకు వస్తున్న వార్తలనుబట్టి, పోటీ చాలా తీవ్రంగా ఉన్నదని, అయినా, కాంగ్రెసు అభ్యర్థికి ఓట్లు బాగా నే లభిస్తున్నవని తెలుస్తున్నది. తిరుపూరులో స్త్రీ ఓటర్లు ఆసక్తిగా ఉంది లేకపోయినా క్యూలలో ఎక్కువమంది వాళ్లే కన్పిస్తున్నారు.

అత్తిలిలో అమ్మన్న రాజాగారికే మెజారిటీ

అత్తిలి, ఫిబ్రవరి 18. అత్తిలి నియోజకవర్గంలో మామూలుగా 7 గంటలకు పోలింగు ప్రారంభమయినది. మధ్యాహ్నం 12 గంటలకి 100 కి 60 వంతులు పోలైనవి. పోలయిన వోట్లలో 100 కి 80 వంతులు శ్రీమతి అమ్మన్న రాజాగారికి పడినవి. ఇది కమ్యూనిస్టులకు బలమైన కేంద్రం. పెదఓలిజలలో అత్యధిక సంఖ్యాకులు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ దాటకి వోటు చేసినా, హరిజనుల ఓటు చీలిపోయినవి. ఐక్యకాంగ్రెసు అభ్యర్థికి పెద్ద మెజారిటీ రాగలదు. కొన్ని బూతులవద్ద కమ్యూనిస్టు ఏజంట్లు కూడ లేరు.

కమ్యూనిస్టుల కనుకూలంగా ప్రచారం చేస్తున్న పోలీసు కానిస్టేబులు, గ్రామనౌకరు పోలీసు అధికారులకు అప్పగించబడ్డారు.

భీమవరం

ఐదు కేంద్రాలలో పోలింగు చాలా చురుకుగా జరిగింది. ఆడవాళ్లు వోటు చేసేటట్టు చాలా పెద్ద క్యూ ఏర్పడినది. ఉదయం 9 గంటలకు 100 కి 15 వంతులు పోలైనవి. కొద్ది గ్రామాల్లో పోలింగు మందకొడిగా జరిగింది.

గ్రామీణ ప్రాంతాలలో పోలింగు చాలా చురుకుగా జరిగినా పట్టణంలో మందకొడిగా వున్నది. గీత పనివారలు యెక్కువగా వున్నచోట్ల కొన్ని బయలోగ్రామాలలో కమ్యూనిస్టు అభ్యర్థికి 100 కి 20 వంతుల వోట్లు పడినవి. మిగతా చోట్ల కాంగ్రెసుకే ఎక్కువ వోట్లు పడినట్లు తెలుస్తున్నది. పట్టణంలో 100 కి 80 వంతులు, గ్రామాల్లో 100 కి 60 వంతులు పోలయినవని చెప్పవచ్చును. ఇక్కడ కాంగ్రెసు-కమ్యూనిస్టుముఖాముఖి పోటీ జరుగుతున్నది. ఒక 80 ఏండ్ల వృద్ధ స్త్రీ నడుతూ పోలింగు బూత్ వద్దకు రావడం గమనార్హమైన విషయం. ఎక్కడో చెదురుగా వోటు రెండుచోట్ల మినహా ఎక్కడా ఘర్షణలు జరుగలేదు.

ఐక్యకాంగ్రెసు అభ్యర్థి శ్రీ నాదెంపల్లి రామయ్య, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వై. పోలిశెట్టిగార్ల మధ్య పోటీ జరిగింది.

కోవెలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 14: ఈ నియోజకవర్గంలో పోలింగు ఉదయం వంకు చాలా మందకొడిగా వున్నది కార్మికులపోస్టే ఎక్కువగా యిటట వున్నవి. రేవు, నాకోశియం, విమానాశ్రయం, లలితానగరం, మరికొన్ని ప్రాంతాలు యిందులో చేరివున్నవి.

వెమూరు

మధ్యాహ్నం 12 గంటలవరకు 100 కి 60 వంతులు వోట్లు పోలైనవి. పోలింగు చాలా ప్రశాంతంగా జరిగింది. ఐక్యకాంగ్రెసు అభ్యర్థి అత్యధిక సంఖ్యాక వోట్లతో నెగ్గుతాడని భావిస్తున్నారు.

పాలకొండ

ఐక్యకాంగ్రెసు అభ్యర్థి శ్రీ పుండరీకాక్షదాసు, స్వతంత్రులు పైడి వరసింహం అప్పారావు, జోలా జగన్నాథం గార్ల మధ్య పోటీ చాలా తీవ్రంగావున్నది. 11 గంటలకు 100 కి 36 వంతులు పోలైనవి.

వాయిల్పాడు

వాయిల్పాడు నియోజకవర్గంలో పోలింగు మధ్యాహ్నంవరకు ఏమాత్రము స్థిరంగా లేదు. తిరువాతిమాత్రం కొంచెం చురుకుగా జరిగింది. కొన్ని గ్రామాలలో 100 కి 60 వంతులు పోలయినవి. సుమారుగా మీద 70 వంతులు పోలుకావలసి వున్నది. చాలా మంది ముస్లిం స్త్రీలు క్యూలో నిల్చున్నారు. కాంగ్రెసుకే విజయావకాశం కలదు.

మల్లేశ్వరం

పోలింగు చాలా చురుకుగా జరుగుతున్నది. తెల్లవారు ఝామునుంచిమళ్ళీ మీద వోటర్లు పోలింగు బూతులుండే ప్రాంతాలకు చేరుకున్నారు. ఆడవాళ్లు, మగవాళ్లు, వేర్వేరుగా పెద్ద పెద్ద క్యూలలో నిలబడారు. 12 గంటలకల్లా చాలా కేంద్రాలలో 100 కి 40 వంతులు పోలయినవి

వడపాలపేట

మధ్యాహ్నంవరకు పోలింగు చురుకుగా ప్రశాంతంగా జరిగింది. ఐక్యకాంగ్రెసు, కమ్యూనిస్టు స్వతంత్ర అభ్యర్థులు పోటీచేస్తున్నారు. ఎవరు గెలిచేది చెప్పడంకష్టం. పోటీ రూత్రం ఐక్యకాంగ్రెసు, స్వతంత్ర అభ్యర్థుల మధ్య చాలా తీవ్రంగావుంది.

బూరుగుపూడి

రాజమండ్రి, ఫిబ్రవరి 18: పోలింగు ప్రశాంతంగా ప్రారంభమైనది. విరివిగా వోట్లు పడుతున్నవి. ప్రతివోటు స్త్రీలు ఎంతో వుత్సాహంతో వోటు వెయ్యడాని కొచ్చారు. మొత్తంమీద 100 కి 60 వోట్లు 11 గంటలకే పోలైనవి. ఇందులో 100 కి 75 వంతులు కాంగ్రెసుకు పడినవని చెప్పవచ్చును. కొవ్వూరులో 200 మంది హరిజనులు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా తిరిగిపోయారు. ఐక్యకాంగ్రెసు అభ్యర్థికి 10 వేలు మెజారిటీ రాగలదని తెలుస్తున్నది.

భ్రాహ్మణతర్ల

ఈ నియోజకవర్గంలో ఓటర్లు చాలా ఉత్సాహంతో వోట్లు వేయడానికి బండిమీద యాత్రీకులవలె వచ్చారు. మొత్తంమీద 100 కి 46 వంతులు ఓట్లు మాత్రం పోలయినవని భావించబడుతున్నది. ఐక్యకాంగ్రెసు అభ్యర్థి శ్రీ నీలిశెట్ల రాములు, స్వతంత్ర అభ్యర్థి బాపు మల్లేశ్వరి రెడ్డిగారలమధ్య చాలా తీవ్రంగా పోటీవున్నది. ఘంటాముగ్గురు స్వతంత్రులు, కమ్యూనిస్టు కూడ పోటీలో వున్నారు.

కొనిగిలో విజయం కాంగ్రెసుదే

కోనిగి, ఫిబ్రవరి 18: కర్నూలు జిల్లా కోనిగి నియోజకవర్గంలో నేడు పోలింగు ప్రశాంతంగా జరిగింది. ఈ నియోజకవర్గంలో టి. జి. తిమ్మయ్య శెట్టిగారు ఐక్య కాంగ్రెసు అభ్యర్థిగానూ, వెంకట రెడ్డిగారు ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థిగానూ పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలోని నందవరం, నాగలదిన్నె పోలింగు కేంద్రాలలో పోలింగు చురుగ్గా జరిగింది. కోనిగిలో మధ్యాహ్నం 12 గంటల వరకూ సూటికి సుమారు 20 వోట్లు పోలయినవి, మొత్తంమీద కాంగ్రెసు అభ్యర్థికే చాలా వోట్లు పడినవిగ కుంటున్నారు.

నిరవెళ్ల పోలింగులో ముస్లిం మహిళల ఉత్సాహం

కర్నూలు, ఫిబ్రవరి 18: నిరవెళ్ళ నియోజకవర్గంలో వోటింగు చురుకుగా ఉన్నట్లు వర్తమానాలు తెలుపుతున్నాయి. పోటర్లు-ముఖ్యంగా ముస్లిం మహిళలు కాంగ్రెసు జండాలు పట్టుకొని, కాంగ్రెసు నినాదాలు చేసుకొంటూ పోలింగు నేవనకు ఉత్సాహంతో ఊరేగి వెళ్లినట్లు వార్తలు చెప్పుతున్నాయి.

బారులు తీరి నిలిచిన ముస్లిం మహిళలు 'మా వోటు కాంగ్రెసుకే' అంటూ ఒకే సమంగా వాళ్ళన్నట్టు ఇప్పుడే కర్నూలుకు తిరిగి వచ్చిన పి. వి. శేషాద్రిగారు చెప్పారు. ఎవ్వరూ తివద్దకు రాలేదనీ, కమ్యూనిస్టులను ఎన్నుకొంటే వచ్చే ప్రమాదం పత్రికల మూలంగా తాను గ్రహించి కాంగ్రెసుకే వోటు చేయడానికి నిశ్చయించుకొన్నానని ఒక యువకుడు చెప్పాడు.

రంగంలో ముగ్గురు స్వతంత్రులున్నప్పటికీ ఇది కాంగ్రెసు కమ్యూనిస్టుల మధ్య ముఖాముఖి పోటీగానే చెప్పవచ్చు.

పల్లెపాలెంలో 11 గంటలకి 50 % పోలు

కాకినాడ, ఫిబ్రవరి 18: పల్లెపాలెం నియోజకవర్గంలో పోలింగు బహు చురుకుగా జరుగుతున్నది. ఉదయం 11 గంటలకే సగం ఓట్లు పోలైనవి. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చేమర్తి తిరుపతి రావుగారికి ఎక్కువగా ఓట్లు వస్తున్నవి. 105 గ్రామాలలోఉన్న 154 పోలింగు కేంద్రాలలో పోలింగు ప్రశాంతంగా జరుగుతున్నది. ఇది ద్విసభ్య నియోజకవర్గం. రిజర్వుడు సానానికి, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రెడ్డి కామయ్యగారు యిప్పటికే పోటీ లేకుండా ఎన్నికైనారు. ఇప్పుడు జనరల్ స్థానానికి పోటీ జరుగుతున్నది. తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు అన్ని పోలింగు కేంద్రాలకు వెళ్లి చూస్తున్నారు.

ప్రతిపాడు, బూరుగుపూడి నియోజకవర్గాలలోగూడా పోలింగు బహు చురుకుగా సాగుతున్నది.

గుంటూరులో కమ్యూనిస్టులకు ప్రొద్దెదురు

గుంటూరు, ఫిబ్రవరి 18: గుంటూరు రెండు నియోజకవర్గాలలోనూ, కమ్యూనిస్టులకు ప్రొద్దెదురుగా ఉన్నది. ఈ రెండింటిలోనూ సుమారు 150 వేల ఓటర్లు వోటు చేయవచ్చునని తెలుస్తున్నది.

పోలింగు ఉదయం సరిగా 7 గంటలకు ప్రారంభమైంది. ఎలాంటి సంఘటన లేకుండా అన్నిచోట్లా పోలింగు ప్రశాంతంగా సాగిపోతున్నది. పోలీసు బందోబస్తు, తదితర పోలింగు యేర్పాట్లు చాలా సంతృప్తికరంగా ఉన్నవి. క్రితం జనరల్ ఎన్నికలలో, పొడుగాటి కమ్యూనిస్టు ఓటర్ల క్యూలు ఉండేవి. ఈసారి అవి కన్పించకపోవడం గమనార్హం. ఇవాళ ఉదయం పోలింగు చాలా చోట్ల మందకొడిగా ఉన్నవి. మధ్యాహ్నానికి 80% ఓటర్లు వోటు చేశారు.

మధ్యాహ్నమంతూడా పోలింగు ఇదే ధోరణిలో ఉంటుంది. మొత్తంమీద నూటికి 50, 55 వంతులకన్నా ఎక్కువ వోట్లు పోలుకాకపోవచ్చునని తెలుస్తున్నది.

ఇక్కడ ఒక ముస్లిం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నప్పటికీ, ముస్లిం ప్రాంతంలోగూడా ఓటర్లలో అంతగా ఉత్సాహం కన్పించడంలేదు. ముస్లింలలో మగవాళ్లకంటే గూడా ఎక్కువమంది ఆడవాళ్లు పోలింగు కేంద్రాలకు వచ్చి ఓటు చేస్తున్నారు. ఘోషా స్త్రీలు చాలామంది పోలింగు కేంద్రాలలో కన్పిస్తున్నారు.

గుంటూరు గ్రామీణ నియోజకవర్గంలో ఓటరసంఖ్య సుమారు 62 వేలున్నది. ఇక్కడ పోటీ కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీలమధ్య కాంగ్రెసు అభ్యర్థి గెలుపు ఖాయమే అనిపిస్తున్నది. గుంటూరు పట్టణ నియోజకవర్గం కంటే యిక్కడ పోలింగు కొంచెం చురుకుగానే ఉన్నది. మధ్యాహ్నానికి 40% ఓట్లు పోలైనవి. కమ్యూనిస్టులకు సహజంగా బలమైన ప్రాంతాలలోనే, ఓటు పడలేదని తెలిసింది. స్తంభాలగరువు ప్రాంతంలో ఓట్లు నూటికి నూరుపాళు కాంగ్రెసుకే పడినట్లు తెలుస్తున్నది.

పెదకూరపాడు నియోజకవర్గంలో ఐక్య కాంగ్రెసు పంపుచున అభ్యర్థి దాదాపు అయిదువేల వోట్లతో గెలుస్తానని తెలుస్తున్నది.

కనిగిరిలో పోలింగు ధోరణి

నెల్లూరు, ఫిబ్రవరి 18: ఇక్కడ ఉదయం పోలింగు కొంత ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ నియోజకవర్గంలోని గ్రామప్రాంతాలలో పోలింగు చురుకుగానే సాగుతున్నట్లు తెలిసింది.

కనిగిరి పట్నంలో ఆడ ఓటర్లను అనుమానాదగా మాచారన్న చేరంపై కొంత మందిని కనిగిరి పోలీసు ఇన్స్పెక్టరు అరెస్టు చేశారు. ఈ సంఘటన వల్ల పోలింగు కొంచెం సేపు ఆగింది. కలెక్టరుకు ఎన్నికల కమీషనరుకుతంతి విజ్ఞప్తులు పంపారు. 8.30 కు అంతా సర్దుబాటుఅయి పోలింగు తిరిగి ప్రారంభమైంది. ఉదయం 11-30 గంటలకు60% ఓట్లు పోలైనట్లు తెలిసింది. ఈ నియోజకవర్గంలో నూటికి 85 వంతులు ఓట్లు పోలు అవుతాయని అంచనా వేస్తున్నారు.

ఓటర్లు ఊరేగింపులతో తిరువాళ్ళకు వచ్చినట్లుగా కొలిసడక బాబండమీద పోలింగు కేంద్రాలకు వచ్చారు.

ఇక్కడ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి, కాంగ్రెసు అభ్యర్థిగా తూమాటి గాంధి గారలు-యిద్దరి పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థికేవిజయావకాశాలు ఎక్కువగా ఉన్నవి.

అభ్యర్థివర్గాలలో నిరాశ, నిస్పృహ స్పష్టంగా కన్పిస్తున్నవి.

గోపాలరెడ్డిగారికి పెద్ద మెజారిటీ

నెల్లూరు, ఫిబ్రవరి 18: ఈ జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు. పేల మెజారిటీతో గెలుపొందనియావాళ్ళటి పోలింగు ధోరణి స్పష్టం చేసింది.

మా విలేఖరి మధ్యాహ్నంవరకూ యీ నియోజకవర్గంలోని 30 గ్రామాలు పర్యటించి పోలింగు ఎలా జరుగుతున్నదిగమనించారు. ఇక్కడి కమ్యూనిస్టు అభ్యర్థి తోడూరు బాలకోటిరెడ్డి,మరో యిద్దరు స్వతంత్ర అభ్యర్థులు, పుచ్చలపల్లి వెంకటసుబ్బారెడ్డి, తోటపల్లి సుబ్రహ్మణ్యంగారలు పోటీ చేస్తున్నారు. చాలా పోలింగు కేంద్రాలలో స్వతంత్ర అభ్యర్థుల తాలూకు ఏ జెంట్లే కల్పించలేదు. వారిపోటీ నామ మాత్రంగానే ఉన్నది. పోతే, అసలు పోటీ కాంగ్రెసు కమ్యూనిస్టుల మధ్య నేనని పోలింగు ధోరణి తెలుపుతున్నది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు పేల మెజారిటీతో గెలుస్తారని అనుకొంటున్నారు.

మేడూరు హరిజనులు, కాంగ్రెసు పతాకాలు చేతబుచ్చుకొని, గాంధికి జై, నెహ్రూకు జై అని జయధ్వానాలు చేసుకొంటూ తిరువాళ్లకు వచ్చినట్లుగా పోలింగు కేంద్రాలకు వచ్చి వోటు చేశారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అతియుత్సాహంతో నియోజకవర్గంలో చాలా పోలింగు కేంద్రాలకు వెళ్ళి చూచారు.

కొన్ని పోలింగు కేంద్రాలలో వారి తాలూకు మనుష్యులెవరూ కన్పించలేదు.

కమ్యూనిస్టులకు వోటు చేయమని ప్రచారం చేసిన వేరానికి ఒక పోలీసు కానిస్టేబుల్ ను అక్కడి డ్యూటీనుంచి తప్పించారు.

ఓటెవరికి?

గుంటూరు పోలింగ్‌లో ఒక వృద్ధురాలి సమస్య

గుంటూరు, ఫిబ్రవరి 18: ఈ వేళ పోలింగు సమయంలో అరండేలు పేటలో 90 యేళ్లు వృద్ధురాలు మెల్లగా చేతి కర్ర సహాయంతో పోలింగు కేంద్రానికి బయలుదేరగా కమ్యూనిస్టు కార్యకర్త ఒక చేయి, కాంగ్రెసు కార్యకర్తలు మరో చేయి పట్టుకొని పోలింగు కేంద్రానికి తీసుకొని, 'నీ ఓటు మాకు వేయమంటే మాకు వేయి' అని ఆమె చెవులో ప్రచారం చేయసాగారు.

ఎవరికి ఓటు చేయాలో అప్పట్లో ఆమెకు సమస్యగానే తియారైనట్లు కన్పించింది. చివరకు ఎవరికి ఓటు వేసిందో తెలియదు.

కడప నియోజకవర్గం

కడప, ఫిబ్రవరి 18: కడప నియోజకవర్గంలో ఈ వేళ ప్రశాంతంగా పోలింగు జరిగింది. కడప తాలూకాలోని చింతకొమ్మదిన్నె, ఎండ్లమర్రి ఫీర్కాలు మాత్రం కడప పట్టణంతో సహా మిగతా కడప తాలూకా అంతా యీ నియోజకవర్గంలో ఉన్నది. ఐక్య కాంగ్రెసు అభ్యర్థి మేకు మహమ్మద్ రహంతుల్లా, కమ్యూనిస్టు అభ్యర్థి జూటూరు వెంకటరామిరెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు శ్రీ పి. టి. వీరారెడ్డి, జానప్రకాశంగారల మధ్య పోటీ జరుగుతున్నది. ఈ నియోజకవర్గంలో మొత్తం 60887 వోట్లు 79 పోలింగు కేంద్రాలు ఉన్నవి. పోలింగు చురుగ్గా జరుగుతున్నది. కడప పట్టణంలో కంటే గ్రామాలలో ఎక్కువ వోట్లు పోలవుతున్నవి. చెన్నూరు, ఖాజీపేట ఫీర్కాలలో మధ్యాహ్నం పన్నెండుగంటలలోగానే నూటికి 65 వోట్లు పోలయినవి.

చెన్నూరు, ఖాజీపేటవంటి పోలింగుకేంద్రాలవద్ద వోట్లు వేసి నిమ్మతిం వోటరు పెద్దపెద్ద బారులుతీర్చి నుంచున్నారు. పురుషులకంటే మహిళలు ఎక్కువమంది వోటు చేశారు.మహిళల పోలింగు కేంద్రాలు పురుషుల పోలింగు కేంద్రాలకంటే ఎక్కువ రద్దీగావున్నవి. కొంతమంది స్త్రీలు ఎండనుకూడా లెక్కచేయకుండా చంటిపిల్లలను సహితం పోలింగు కేంద్రాలకు వచ్చారు.

ఖాజీపేట ఫీర్కాలోని ముతిలూరు పాడు గ్రామంలో మొత్తం 900 మంది ఓటర్లకుగాను 658 మంది మధ్యాహ్నంలోగానే వోటు చేశారు.

చెన్నూరు, అలంఖాన్‌పల్లి మొదలయిన ఒకటి రెండు పోలింగు కేంద్రాలలో తప్ప కమ్యూనిస్టుల ఏజంట్లుగాని, కమ్యూనిస్టు పతాకాలుగాని అంతగా కనిపించడం లేదు. మెడ్యాలలు తదితరులు సమస్యా తీవ్ర స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ బాబుప్రకాశం గారుగాని, ఆయిన ఏజంటుగాని పోలింగు కేంద్రాలవద్ద కనిపించకపోవడం గమనించదగ్గ విషయం.

మొత్తంమీద పోలింగు కేంద్రాలలో కాంగ్రెసు అభ్యర్థికి నూటికి 50 వోటు పడినవని అంచనా. మొత్తంమీద లేమ అభ్యర్థి చాలా తేల్లు మెజారిటీతో గెలుపొందుతాడని అంచనా వేస్తున్నారు.

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రెడ్డి శివరామరెడ్డిగారల మధ్య ముఖాముఖి పోటీ. పోలింగు చురుగా జరిగింది. చాలా ఓటర్ మెజారిటీతో ఐక్యకాంగ్రెసు అభ్యర్థి గెలుపొందుతాడని అంచనా వేస్తున్నారు.

కాంగ్రెస్‌పై మమత

పేలూరు, ఫిబ్రవరి 16: నూజివీడు నియోజకవర్గానికి చెందిన ఈ గ్రామంలో నిన్న పోలింగు జరిగిన సందర్భంలో, ఒక వృద్ధ క్రైస్తవ స్త్రీ అస్వస్థత వలన ఉండి గూడా కాంగ్రెసు సుందరిపోలేక అతికష్టంమీద పోలింగు కేంద్రానికి వచ్చి తన ఓటు ఎడ పెట్టెలో వేయించమని ప్రిసైడింగు ఆఫీసరుకు చెప్పి ఇంటికి వెళింది. ఇంటికి వెళ్లిన కొద్ది సేపట్లోనే ఆమె మరణించింది.

'మా చర్ల'

అదే విధంగా మాచర్ల నియోజకవర్గంలో 75 వలిగాల జాతీయ ముస్లిం ఒకరు తన ఓటును కాంగ్రెసు అభ్యర్థికి యిచ్చి ఇంటికి వచ్చిన వెంట నేమరణించాడు.

వేటపాలెం

వేటపాలెం, ఫిబ్రవరి 17: ఈ నెల 16 వ తేదీ యిచ్చట పోలింగు జరిగిన సందర్భములో తేలిన కులకూరాలు శ్రీ కోటికి నాగయ్యగారి పతీమణి, గుట్టమ్మగారు 85 సంవత్సరాల వయసు యిచ్చి యిరు తన ఓటును ఓపికతో వచ్చి కాంగ్రెసు అభ్యర్థికి వేసినట్లు పోలింగు కేంద్రం అధికారులే పడి పోగా, కాంగ్రెసు వాలంటీర్లు రిక్షాలో ఆమెను ఇంటికి చేర్చారు.

ఆ రోజు రాత్రి సుమారు 4 30 గంటలకు ఆమె భౌతిక దేహాన్ని విడిచింది.

ఉయ్యూరు స్థానానికి అతి తీవ్రమైన పోటీ

నియోజకవర్గమంతటా ఉద్రిక్తత: దాదాపు 10 వేలమంది వలంటీర్ల ప్రచారం

విజయవాడ, ఫిబ్రవరి 18: కృష్ణాజిల్లాలో ఎన్నికల ఉద్యమం, యివాళ ఉయ్యూరు పోలింగుతో చరమాంకానికి చేరుకుంటుంది. ఉయ్యూరు లోనూ, నియోజకవర్గంలోని యితర గ్రామాలలోను, ఎక్కడి చూచినా కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీల పతాకాలు వేసేకు వేలుగా ఎగురుతున్నది. ప్రజలలో ఉద్రిక్తత చాలా తీవ్రంగా ఉన్నది.

పోలింగు బూతులకువెళ్ళే ఏర్పాడు చూచినా వాలంటీర్లు మయమే. రెండు పార్టీల తరఫునా సుమారు 10 వేలమంది వాలంటీరు పనిచేస్తున్నారు. ఒక్క ఓటుగూడా దీరుపోకుండా వేయించాలని తీవ్రంగా కృషి జరుగుతున్నది. సందు గుడుసళ్లు, వికలాంగులు చంటిపిల్లల తల్లులు, పోలింగు కేంద్రాలకు వచ్చి వోటు వేస్తున్నారు. పురుషులు వెళ్ళని పవిత్రస్థలాలు వచ్చి బాలెంతలు నడికట్టుతో వచ్చి వోటు చేస్తున్నారు.

ఈ నియోజకవర్గంలో పెద్దహంగామా కోసం, రెండు పార్టీల తరఫునా వేలాదిగా వాలంటీర్లను దిగుమతి చేశారు.

మైలు పొడుగునా రోడ్లవెంబడి వాలంటీర్లు చేతుల్లో పతాకాలు తిప్పుతూ పాటలు వినాదాలు చేసుకొంటు ధరించి బారులుతీర్చి నిలబడి ఉన్నారు.

ఉదయమంతా పోలింగు బహు చురుకుగా జరిగింది. కొన్ని గ్రామాలలో మధ్యాహ్నం వరకు సమయానికి నూటికి 60, 65 వంతులు ఓట్లు పోలైనట్లు తెలిసింది.ఉయ్యూరు పట్నంలో మొత్తం 5428 ఓట్లున్నవి. వీటిలో మధ్యాహ్నం వరకు సమయానికి 2700 ఓట్లు పోలైనవి. మధ్యాహ్నానికి 8-30 గంటలకు 3500 ఓట్లు పోలైనవి. పోళ్ళపాడు గ్రామంలో మొత్తం 700 ఓట్లు లోనూ, మధ్యాహ్నానికి 550 ఓట్లు పోలైనవి.

శాంతి భద్రతలు కాపాడడానికి పోలీసులు [illegible] ఉన్నారు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ రామ్సుడ్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు నారాయణరావు గుడివాడ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీనివాసులు నాయుడుగారలు, జీపులలో తిరుగుతూ శాంతిభద్రతల కాపాడుటకు తగిన జాగ్రత్త చర్యలు తీసుకొంటున్నారు. ఏచిన్న సంఘటన జరిగినా బహుళ్యండమైన కలహం ప్రజ్వరిల్లేట్లు కన్పిస్తున్నది.

ఉయ్యూరులోని 1200 ముస్లిం వోటర్లలో మధ్యాహ్నం వరకు సమయానికి 660 వోట్లు పోలైనవి. కాంగ్రెసుకు 500 ఓట్లు పడినట్లు తెలిసింది. నియోజకవర్గ గ్రామాలలో మగ వోటర్లకంటే అధిక సంఖ్యాకంగా ఉన్న ఆడ వోటర్లు, ఉదయానికే పెద్ద పెద్ద

ప్రపంచ కార్మిక దినం నాడు సెలవు

మద్రాస్ అసెంబ్లీలో కమ్యూనిస్ట్ తీర్మాన ఓటమి

మద్రాసు, ఫిబ్రవరి 17: మే 1 వ తేదీ అఖిల ప్రపంచ కార్మికులకు ప్రధానమైనందున సెలవుదినంగా ప్రకటించాలని ఒక కమ్యూనిస్టు శాసన సభ్యుడు మద్రాసు శాసనసభలో ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని మద్రాసు శాసనసభవారు ఇవాళ తిరస్కరించారు.

మద్రాసు శాసనసభా నాయకులు మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ బందర్భాన మాడిచిన దర్పకు సమాధానంగా ఇల్లా చెప్పారు: "ప్రభుత్వం వారీ ప్రతిపాదనను ఆమోదించజాలదు. అంతిమాత్రాన కార్మికులంటే వారికి అభిమానంలేదనిగాని పేదలఎడ సానుభూతిలేదనిగాని, వారి స్వేచ్ఛ గిట్టదనిగానిగాదు. స్వేచ్ఛఅనేది,స్వాతంత్ర్యమనేది యావద్భారతి ప్రజకు ఉండాలిగాని ఒక్క కార్మికులకేగాదు."

"వర్గసంఘర్షణపై సంఘం బర్లిలాలనేది కమ్యూనిస్టు సిద్ధాంతం మరియు రష్యానుంచి కమ్యూనిస్టులు దీన్ని దిగుమతి చేశారు. వర్గసంఘర్షణపై కార్మిక స్వాతంత్ర్యం బర్లిలాలనే దానికి మేము అంగీకరించము. ప్రతిదానికి పాశ్చాత్యులను అనుకరించడం వికృతంగా ఉంటుంది. మనదేశపు కార్మికులకు మహర్నవమి, సంక్రాంతి, ఆగస్టు 15, జనవరి 26, జనవరి 30 తేదీలు పర్వదినాలు. మన కమ్యూనిస్టులకీ ఈపర్వదినాలు, ప్రజల పండుగదినాలు సెలవులతో నిమిత్తంలేదు. రష్యాలో ఏ రోజు సెలవఇస్తే ఆ రోజు వీరికి సెలవు కావాలి. "జనవరి 30 సర్వోదయ దినోత్సవం" "మనం స్వరాజ్యం సాధించిన పద్ధతి వేరు. రష్యా పద్ధతి గాదు. అభ్యుదయ సాధనకు వారిపద్ధతులే మనం అవలంబించ నవసరంలేదు. మే 1 కి సెలవ ఇవ్వవంతి మాత్రాన ఈ ప్రభుత్వం కార్మిక అభ్యుదయానికి విరుద్ధమని వాదించరాదు. ఊరికే సెలవలు ప్రకటించడంగాదు మన పద్ధతి. కొలవలసింది పని. కొద్దుపని. కలుదిట్టమైన పని. అందువల్ల గౌరవసభ్యుని ప్రతిపాదన ఆమోదించలేను."

అనంతరం చిన్న కొట్టుసుబ్బయ్యపాల బిల్లుకు కొన్ని సవరణలు సూచిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు ఎం. కల్యాణసుందరంగారు తెచ్చిన సవరణ బిలును సభవారు నిరాకరించారు. ఈ సందర్భంలో జరిగిన కార్మిక మంత్రి [illegible] సమాధానమిస్తూ [illegible] లో భారతీయ యావద్భారతి [illegible] నీ, అంతిమరకు [illegible] అన్న సవరణనీ, వారికారణాలనుబట్టి సానా అట్టి సంస్కరణను లేకపోతే తాను ఒక సవరణ బిల్లును ప్రతిపాదించగలమని హామీ ఇచ్చారు.

సభాధ్యక్షులు అంతట సభను మధ్యాహ్నం 2½ గంటలకు వాయిదా వేశారు.

"కామ్రేడ్ స్పీకర్ అనకూడదు" మద్రాసు అసెంబ్లీలో నిర్ణయం

మద్రాసు, ఫిబ్రవరి 17: మే 1 తేదీ సెలవు యివ్వాలనే బిలును మద్రాసు శాసనసభలో ప్రవేశపెడుతూ "కామ్రేడ్ స్పీకర్" అని సంబోధించారు అవిధంగా పిలవడం మన సభా మర్యాదకు అనుగుణమా అని ఒక కాంగ్రెసు సభ్యుడు సభాధ్యక్షుణ్ణి ఒక నిర్ణయం ఇవ్వవలసినదిగా అర్థించారు.

"కామ్రేడ్ స్పీకర్" అని పిలవరాదనీ, "మిస్టర్ స్పీకర్" అని పిలవాలనీ సభాధ్యక్షులు శివషణ్ముగం పిళ్లే గారు నిర్ణయమిస్తూ అల్లా ఇక ఎన్నడూ పిలవద్దని కమ్యూనిస్టు సభ్యుని మందలించారు.

అపైన గౌరవసభ్యుడు "ఘనం తలయువర్ అవర్ స్పీకర్" అని సంబోధించి తన ఉపన్యాసాన్ని కొనసాగించాడు.

పొగాకును దగ్గరకు రానివ్వని ఊరు

మధురై, ఫిబ్రవరి 16: పొగాకును కానీ, తుక్కుపొడినికానీ, ఏవిధంగాను దగ్గరకు రానివ్వని వూరు ఒకటి ఉన్నది. రామనాథపురంజిల్లా సాతూరుతాలూకా ఆలంకుళం అనేగ్రామం కు సంబంధించి పొగాకును ఏ రూపములోనూ దగ్గరికి రానివ్వకూడదని నిశ్చయించుకున్నది. అది అక్షరాలా అమలు జరుపుతున్నది.

గ్రామ పెదలు ఈవిషయాన్ని పెద్దముఖ్యమంత్రి కామరాజ్ గారికి తెలియజేశారు.

యానాముకు మద్రాస్ సహకారచట్టం వర్తింపు

పుదుచ్చేరి, ఫిబ్రవరి 17: పుదుచ్చేరి రాష్ట్రానికి చెందిన, ఆంధ్రరాష్ట్రం మధ్య ఉన్న, యానాముకు 1952-వ సంవత్సరపు మద్రాసు సహకార సంఘాల చట్టాన్ని వర్తింపచేయాలని విడికీ వ్యవహారాలశాఖ ఆదేశించింది.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St, Madras.



కేంద్ర కార్మికమంత్రి శ్రీ జగ్జీవన్ రాంగారు రామచంద్రపురం వచ్చిన సందర్భంలో, స్థానిక ప్రజాపార్టీఅధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రరాజుగారు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు తిరుమలరావుగారు స్వాగతమిస్తున్న దృశ్యం.

రామచంద్రపురంలో శ్రీ ఎస్. కె. పాటిల్ కాంగ్రెసు ప్రచార సభలో ఉపన్యసిస్తున్న దృశ్యం. శ్రీ మొదలి కంటి తిరుమలరావుగారు తెలుగులోకి అనువదించి చెబుతున్నారు.



అంతర్వేదిలో జరిగిన కాంగ్రెసు ప్రచారసభకు వచ్చిన అశేష ప్రజాసమూహం.

కొప్పూరు హిందీ ప్రేమిమండలి సభ్యులు, విద్యార్థులు.

సరసన్నపేట పోలింగు సందర్భంలో ఓటు చేయడానికి ఓపికగా క్యూలో నిలబడిఉన్న ఓటర్లు.

గోవధ విరమణకు ముస్లిములనిశ్చయం

ఇండోర్, ఫిబ్రవరి 17: ఆవులను చంపటం విరమించటానికి మధ్య భారత జిల్లాలోని అనేకమంది ముస్లిములు నిశ్చయించుకొన్నట్లు ప్రభుత్వానికి పూర్తివాగ్దానం లభించింది.

నెహ్రూ యుగోస్లావియా ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: యుగోస్లావియా ఉపరాష్ట్రపతి మార్షల్ టిటో ఆహ్వానంపై నెహ్రూ అంగీకరించారనీ, వచ్చే నవంబరులో నెహ్రూ అక్కడికి వెళ్లవచ్చునని యుగోస్లావియా వార్తా సంస్థ ప్రకటించింది.

ఫ్రాన్సులో మంత్రివర్గ నిర్మాణం

పీనో ప్రయత్నాల సాఫల్యం

పారిస్, ఫిబ్రవరి 17: సోషలిస్టు పార్టీకి చెందిన శ్రీ పియరే పీనో మంత్రివర్గాన్ని నిర్మించటం దాదాపు జరిగిపోయినట్లే అని ఆయన ప్రతినిధి ఒకరు అన్నారు. ఒకటి రెండు చిన్న సవరణలకు మాత్రమే నియామకాలు తేవాయిగా వున్నవట. ఈయన ప్రయత్నానికి నిపించిన ప్రతిబంధకాలన్నీ ఇవ్వాళే ప్రొద్దుటికి సమసిపోయాయి. శుక్రవారంనాడు తన మంత్రివర్గ జాబితాను పార్లమెంటు ముందు వుంచగలనని మధ్యాహ్నం పీనో అధ్యక్షునికి తెలుపబోతున్నారు. 1947తర్వాత సోషలిస్టు పార్టీ మంత్రివర్గం నిర్మించటం ఇదే మొదలు.

భారత వెండి బంగారు వ్యాపారస్తుల సంఘం

కోయంబత్తూరు, ఫిబ్రవరి 17 గత వారం బొంబాయిలో జరిగిన అఖిల భారత వెండి బంగారు వ్యాపారస్తుల మహాసభ ఈ సంవత్సరం కేంద్ర కార్యవర్గంలో ఎ. పాండురంగయ్య, పి. గోపాలకృష్ణయ్య, పి. కె. రాజు, కె. ఆర్. రాధాకృష్ణన్ గార్లకు సభ్యత్వం ఇవ్వబడింది.

ప్రధాని దేశీయ సహాయ నిధికి టిటో పిరాళం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: భారత ప్రధాని జాతీయసహాయనిధికి యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో 50 వేలరూపాయల విరాళం పంపారు. నిన్న యుగోస్లావ్ రాయబారి నికోలస్ దీనిని భారత విదేశ కార్యాలయానికి అందజేశారు.

ఆసియాఫ్రికా మహాసభ: చైనా సమ్మతి

హాంగ్ కాంగ్, ఫిబ్రవరి 17: ఇండోనేషియాలో వచ్చే ఏప్రిల్ లో జరగనున్న ఆసియా ఫ్రికా మహాసభకు రావలసిందన్న ఆహ్వానాన్ని చైనా అంగీకరించింది. ఈ సంగతిని పెకింగ్ రేడియో ప్రకటించింది. అయితే మహాసభకు ప్రధాని చౌ ఎన్ లై వస్తారో లేదో అనేదేమీ చెప్పలేదు.

శ్రీ కేవల్ సింగ్

కర్నూలు, ఫిబ్రవరి 16: ఫ్రెంచి ఇండియా పరిపాలకునిగా శ్రీ కేవల్ సింగ్ గారు తమ కర్నూలు ప్రయాణం మార్చివరకు వాయిదా వేసుకున్నారు.

జగగయ్యపేటలో సభల నిషేధం

30 సెక్షన్ అమలు

జగగయ్యపేట, ఫిబ్రవరి 17: ఈనెల 15 వ తేదీనుంచీ అక్కడి పోలీసు సర్కిలులో 30వ సెక్షన్ అమలు జరిగింది. సభలు ఊరేగింపులు బస్సు రాలు జరపరాదంటూ ఒక నోటీసు ముందుగా డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు అనుమతి పొందాలి.

పుల్లంపేట సంఘటన

రాజంపేట, ఫిబ్రవరి 16: నిన్న సాయంత్రం పుల్లంపేటలో కమ్యూనిస్టులకు కాంగ్రెసు సానుభూతిపరులకు మధ్య కొట్లాటజరిగిన ఫలితంగా పలువురైదుగురు గాయపడినట్లు ఇప్పటికి వార్తవచ్చింది.

నిన్న సాయంత్రం పుల్లంపేట గ్రామంలో కాంగ్రెసువాదులు ఇంటింటికి తిరిగి ఎన్నికలప్రచారంచేస్తూ శ్రీ. పిడికిటి వెంకటసుబ్బయ్యగారి భార్య యింటికి ఓటు అడగడానికి వెళ్లారు. ఆయింటిపై కమ్యూనిస్టుజెండా ఎగురవేయబడింది. మరొక ప్రక్క కాంగ్రెసు జెండాను ప్రతిష్ఠించి యజమానురాలిని కాంగ్రెసుకు ఓటుచేయవలసిందిగా కమ్యూనిస్టు జెండాను తొలగించవలసిందిగాను కోరారు. అంతట ఆ యింటిలో నేవున్న, కమ్యూనిస్టు కార్యకర్తలమధ్యనుంచి కొందరువచ్చి వాదోపవాదాలు ప్రారంభించారు. దానిపై యిరుపక్షాలవారికి కొట్లాట జరిగింది. సోడాబుడ్డు స్వేచ్ఛగా ఉపయోగించబడినవి. పలువురైదుగురు గాయపడారు. వారు తెలియగానే రాజంపేట పోలీసు ఇన్ స్పెక్టరు ఆ గ్రామంవల్లి పరిస్థితులు అదుపులోకి తెచ్చారు. పోలీసు అధికారులు దర్యాప్తు గావిస్తున్నారు.

ఇందిరా గాంధీకి మంత్రి పిరాళం

జయపూర్, ఫిబ్రవరి 16: రాష్ట్ర పన్నుల శాఖ మంత్రి శ్రీ బాబ్లీ ప్రసాద్ తన ఆదాయంలో అరోవంతు సంపత్తి జాతీయోద్యమానికు విరాళంగా యివ్వనిశ్చయించారని భూదాన సంఘ కార్యదర్శి తెలుపుతున్నారు.

కేసరిపల్లిలో 17 మంది అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 17: నిన్న కేసరిపల్లి దగ్గర జరిగిన సంఘటనలో పోలీసులు కొందరు కమ్యూనిస్టులను 9 మంది కాంగ్రెసువారిని అరెస్టుచేశారు. వారిమీదనే వారిని నిలిపివేశారు.

● నామమాత్రి ఉచ్చారణతోనూ
● ఒక్క ఉపవాసముతోనూ
● ఒక్క రాత్రి నాట్యమాడుల జాగరణతోనూ

యీ జన్మలోనేగాక మరుజన్మలో గతి అన్నిజన్మలలోని పాపాలూ పటాపంచలగునని హిందూపురాణములు ఉద్ఘోషించు మహాశివరాత్రి పర్వదినమునకు అపూర్వ ప్రదర్శనము

జయంత్ దేశాయిగారి
శివరాత్రి
(హిందీ)
* నిరూపరాయ్
* త్రిలోక్ కపూర్
* మనోహర్ దేశాయి * నిరంజనశర్మ
మొదలగువారు నటించిరి.

19-2-55 నుండి శ్రీ మారుతి - విజయవాడ
శ్రీ మంగ్వా - రాజమండ్రి.

భారత పిక్చర్సు,
విజయవాడ, : : గుంతకల్.

సౌందర్యానికి ఆరోగ్యవంతమైన మార్గము!

మనోహర సువాసనగల మార్గో సబ్బు శుద్ధిచేసిన వేపనూనెతో తయారైంది. మృదుత్వం, ఆరోగ్యం యిచ్చి చర్మపు ఆరోగ్యాన్ని కాపాడును. ఇందులో "క్లోరోఫిల్" కూడా గలదు. ఇది చర్మవ్యాధులను, దుర్వాసనను పోగొట్టును

MARGO SOAP
Toilet and Hygienic

THE CALCUTTA CHEMICAL CO., LTD. CALCUTTA-29
దక్షిణ ఇండియా అఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

వచ్చే వారంలో!

నీలా ప్రొడక్షన్సు వారి.....

అతను యువతి?

అద్భుత అపరాధ పరిశోధక చిత్రం...
తమిళ మళయాళ కన్నడ భాషలలో
విశేష ప్రజాదరణ పొంది యిప్పుడు
తెలుగులో వస్తుంది!

నరసన్నపేటలో వర్తకుల కొట్లాట

శ్రీకాకుళం, ఫిబ్రవరి 16: మొన్న 14 వ తేదీ నరసన్నపేట గ్రామంలో యిద్దరు వర్తకులమధ్య వాగ్వాదం పెరిగి దెబ్బలాటదాకా దిగింది. ఇద్దరికీ బలమైన గాయాలు తగిలినవి. ఇలాంటి సంఘటనలు యింకా జరగకుండా వీధులలో పోలీసుకాపలా యేర్పాటు చేయబడింది. బజారువీధిలో దుకాణాలు నిన్నయినాళ్ళ మూసివేయబడినది.

కీ॥ శే॥ శ్రీ కృష్ణంరాజు: సంతాపసభ

భీమవరం, ఫిబ్రవరి 14 స్థానిక వరకవిసంఘ భవనంలో శ్రీ కృష్ణంరాజు గారి మృతికి సంతాపం తెలుపుటకు గాను నిన్న శ్రీ దామోదరదాస్ జి అధ్యక్షతన సభ జరిగింది. పాలకోటి సత్యనారాయణశర్మ, అయ్యగారి సుబ్బరాయుడు, పాలపారిధి, చిదంబరం గార్లు ప్రసంగించారు.

సభవారు సంతాప తీర్మానం ఆమోదించారు. వారి కుటుంబానికి తమ పామ సానుభూతి ప్రకటించారు. శ్రీ కృష్ణంరాజుగారి స్మారక చిహ్నం ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సిరస్థాయిలో చేపట్టవలెనని తీర్మానించారు.